# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 279, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -09 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## మానవ శక్తిని మించింది లేదు...

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ కామెంట్

### ఢిల్లీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడతామని హామీ

ఢిల్లీ బరిలో బీజేపీ విక్టరీ

సంతోషం వ్యక్తం చేసిన మోదీ

గర్వించేలా చేశారంటూ బీజేపీకి కార్యకర్తలకు కితాబు

జనశక్తి అత్యంత శక్తివంతమైనది.. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంపై ప్రధాని మోదీ




న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం దిశగా సాగుతోంది. 27 ఏళ్లుగా ఢిల్లీ పీఠం కోసం ఎదురుచూస్తున్న బీజేపీ... ఈసారి అనుకున్నది సాధిస్తోంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించడం ద్వారా కాషాయదళం ఢిల్లీ గద్దెనెక్కబోతోంది. దీనిపై ప్రధానమంత్రి

"బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ సోదర సోదరీమణులందరికీ అభివందనాలు, శుభాకాంక్షలు. ఎనలేని ఆశీస్సులు, అపారమైన ప్రేమ అందించిన మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి ఢిల్లీ సమగ్రాభివృద్ధికి పాటుపడతాం.

2లో

## ఎన్నికల ఫలితాలు మాకు దెబ్బే... కానీ!: అతిశీ



- ప్రజల తీర్పును గౌరవిస్తున్నామన్న అతిశీ
- నేను గెలిచినా సంబరాలు చేసుకునే సమయం కాదని వ్యాఖ్యలు
- బీజేపీపై పోరాటం కొనసాగుతుందని వెల్లడి


న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమకు దెబ్బేనని, ప్రజల తీర్పును మాత్రం గౌరవిస్తున్నామని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మిగతా..2లో

## మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు... ఉత్తరాదిలో కూటమి నేతల హవా!



- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

## ఢిల్లీలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే నిజమయ్యాయి




2

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలపై చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే నిజ మ య్యాయి. దేశ రాజధానిలో అధికార ఆప్‌పై బిజెపి ఆధి పత్యం సాధించింది. ఢిల్లీ శాసన సభలోని 70 సీట్లలో బిజెపి 48 సీట్లను కైవసం చేసు కోగా ఆప్ 22 సీట్లకు పరి మితం అయింది.

## 13న ట్రంప్‌తో మోడీ భేటీ




2

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు రెండు దేశాల్లో ఆయ న షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రధానమంత్రి పర్యటన వివరాలను శుక్రవారంనాడు వెల్లడించింది. ఫ్రాన్స్ పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మిగతా..2లో

## కేజ్రీవాల్‌ను ఓడించిన బీజేపీ నేత... ఎవరీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ?



2

కేజ్రీవాల్‌పై 4 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిన పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ

2013లో రాజకీయ ఆరంగేట్రం చేసిన పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ

ఎన్నికలకు ముందు 'రిమూవ్ కేజ్రీవాల్ సేవ్ నేషన్' ప్రచారాన్ని ప్రారంభించిన వర్మ

## నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడుతో సీఎం చంద్రబాబు భేటీ..

### స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం..

- వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం
- హైదరాబాద్ లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు
- నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేస్తున్నామని అందుకు కేంద్రంతోపాటు నీతి ఆయోగ్ సా కారం కూడా కావాలి




అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీతో సమావేశం అయ్యారు. సచి వాలయం వేదికగా వీరి భేటీ జరగగా.. మీటింగ్ లో

ఐటీకి ప్రోత్సాహం, విమానాశ్రయాలు, ప్రైవేటు విద్యుత్తు ప్లాంట్లు సహా పలు ఆవిష్కరణలకు నాంది పలికారన్నారు. భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఆలోచనలు, పాలసీలు అమలుచేసే నాయ కులతో ప్రజల జీవితాలు మారుతాయన్నారు. వాజపేయీ హయాంలో అమలుచేసిన సంస్కరణలను అందిపుచ్చుకొని అనేక పాలసీలు తీసుకొచ్చిన చంద్రబాబు ప్రజల జీవి తాలు మార్చారని కొనియాడారు.

రాష్ట్రా భివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలు, వనరులు, సవాళ్లను సీఎం వివరించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఏఐ ప్రొఫెషనల్, వన్ ఎంటర్ ప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం గా మిగతా..2లో

## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణలోనూ విజయం సాధిస్తాం



2లో

- కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా
- ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందన్న కేంద్రమంత్రి
- ఈ గెలుపుతో దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి ఊపు లభిస్తుందని వ్యాఖ్య


## ఢిల్లీ ఫలితాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!



2

- ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందన్న పవన్
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస
- మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని
- డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని వ్యాఖ్య

## ఢిల్లీ ప్రజలు మార్పుకు ఓటు వేశారు: ప్రియాంకాగాంధీ



2

ప్రస్తుత పరిస్థితులపై ఢిల్లీ ప్రజలు విసిగిపోయారన్న ప్రియాంక

మనందరం మరింత కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచన

గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన వయనాడ్ ఎంపీ

## రేవంత్ మరో సాహసం- కేసీఆర్ అలర్ట్, కీలక మలుపు..!!


### ప్రజల్లో తన బలం నిరూపించుకునేందుకు స్థానిక సంస్థల ఎ న్నికలకు సిద్ధం

- రుణమాఫీ, రైతు భరోసా వంటి వాటి అమలు ద్వారా ప్రజల్లో సానుకూలత పెరిగిందనే అంచ నాతో ఉంది
- ప్రజల్లో తన బలం నిరూపించుకునేందుకు రేవంత్ స్థానిక సంస్థల ఎ న్నికలకు సిద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ కేంద్రంగా హైకమాండ్ తో మంత్రాంగంలో ఆసక్తి కర నిర్ణయాలు
- ఈ నెల 10, 12, 15న పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనుండగా, 10వ తేదీలోగా సిబ్బందిని నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ
- ఎన్నికలకు సిద్ధం అవ్వటంతో అటు బీఆర్ఎస్ అప్రమత్తం అయింది
- రేవంత్ తో పాటుగా బీఆర్ఎస్, బీజేపీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ కేంద్రంగా హైకమాండ్ తో మంత్రాంగంలో ఆసక్తి కర నిర్ణయాలు వెలువడుతున్నాయి.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలింది: హరీశ్ రావు



2లో

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హవా

రెండో స్థానంలో ఆప్

కనీసం బోణీ కొట్టని కాంగ్రెస్

ఈ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ పాత్ర అమోఘం అంటూ హరీశ్ ట్వీట్

హైదరాబాద్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. కాంగ్రెస్ కనీసం ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి లేకపోవడం పట్ల ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు. మిగతా..2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# ఎన్నికల ఫలితాలు

## మాకు దెబ్బే... కానీ!: అతిశీ

మొదటి పేజి తరువాయి

అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సౌరబ్ భరద్వాజ్ వంటి కీలక నేతలు ఓటమి చెందారు. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేతల్లో అతిశీ మాత్రమే విజయం సాధించారు. కల్కాజీ స్థానం నుండి ఆమె సమీప బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. తన గెలుపు నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు తమకు తీవ్ర నిరాశ కలిగించాయని అన్నారు. ఈ ఎన్నికల్లో తాను గెలిచానని, కానీ సంబరాలు చేసుకునే సమయం మాత్రం కాదన్నారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన కల్కాజీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ లు పరాజయం పాలయ్యారు. అటు బీజేపీ ఇప్పటికే భారీ ఆధిక్యంతో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళ్తోంది. అయితే, ఆప్‌కు ఊరటనిచ్చేలా ఢిల్లీ సీఎం అతిశీ మార్లేనా విజయం సాధించారు. కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరీని 3,500 ఓట్ల తేడాతో ఓడించారు. మొదటి నుంచి వెనుకంజలో ఉన్న అతిశీ.. ఊహించని విధంగా ఆఖరి రౌండ్‌లో పుంజుకొని విజయం వైపు దూసుకెళ్లారు.

2020, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీలో ఏం జరిగింది?

2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి అతిశీ ఈ స్థానాన్ని 11,393 ఓట్ల ఆధిక్యంతో గెలుచుకున్నారు. ఆమెకు 52.28శాతం ఓట్ల వాటాతో 55,897 ఓట్లు వచ్చాయి. అతిశీ ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి ధరంబీర్ సింగ్‌కు 41.63 శాతం అంటే 44,504 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి శివానీ చోప్రా కేవలం 4,965 ఓట్లతో (4.64శాతం) మూడవ స్థానంలో నిలిచారు. ఇక 2015 ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి అవతార్ సింగ్ ఈ స్థానాన్ని గెలుచుకున్నారు. ఆయనకు 55,104 ఓట్లు (51.7 శాతం) ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి హర్మీత్ సింగ్ కల్కా 35,335 (33.16 శాతం) ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.

## మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు...

## ఉత్తరాదిలో కూటమి నేతల హవా!

న్యూఢిల్లీ : ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలే నిజమయ్యాయి

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ఒక్క సీటూ గెలుచుకోలేకపోయింది. కీలక ఎగ్జిట్ పోల్స్‌లో వాస్తవ ఫలితాలకు బాగా దగ్గరగా ఉన్నవి ఏక్సిస్ మై ఇండియా అంచనాలే. బిజెపి 45 నుంచి 55 సీట్లు గెలుస్తుందని, ఆప్‌కు 15 నుంచి 25 సీట్లు రావచ్చునని ఏక్సిస్ మై ఇండియా సూచించింది. కాగా, టుడేస్ చాణక్య బిజెపికి 4557 సీట్లు, ఆప్‌కు 1325 సీట్లు సూచించింది. పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్ బిజెపి, మి త్ర పక్షాలకు 40 నుంచి 44 సీట్లు వస్తాయని జోస్యం చెప్పగా ఆప్‌కు 25 నుంచి 29 సీట్లు రావచ్చునని సూచించింది. పిమార్క్ ఎగ్జిట్ పోల్ బిజెపి, మిత్ర పక్షాలకు 3949 సీట్లను ఆప్‌కు 2131 సీట్లను సూచించింది. జెవిసి ఎగ్జిట్ పోల్ బిజెపి మిత్ర పక్షాలకు 3945 సీట్లు, ఆప్‌కు 2231 సీట్లు వస్తాయని అంచనా వేసింది. చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ బిజెపి మిత్ర పక్షాలకు 3944 సీట్లు, ఆప్‌కు 2528 సీట్లు రావచ్చునని అన్నది. కొన్ని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు బిజెపికి భారీ సీట్ల సంఖ్యను సూచించాయి. బిజెపి4961 సీట్లతో అఖండ విజయం సాధిస్తుందని, అధికార పార్టీకి 1019 సీట్లు వస్తాయని సిఎన్‌ఎక్స్ జోస్యం చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ ఎన్‌డిఎకు 51 నుంచి 60 సీట్లు లభించవచ్చునని, ఆప్‌కు 1019 సీట్లు రావచ్చునని సూచించింది. రెండు సర్వేలు ఆప్ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పాయి. వీ ప్రిసైడ్ ఆప్‌కు 4652 సీట్లు, బిజెపికి 1823 సీట్లు వస్తాయని సూచించగా మైండ్ బ్రింక్ మీడియా ఆప్‌కు 4449 సీట్లు, బిజెపికి 2125 సీట్లు, కాంగ్రెస్‌కు 01 సీటు రావచ్చునని సూచించింది. మాట్రిజ్ ఎగ్జిట్ పోల్ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ 3540 సీట్లు, ఆప్ 3237 సీట్లు గెలుస్తాయని జోస్యం చెప్పింది. డివి రీసర్చ్ ఆప్‌కు 2634 సీట్లు, బిజెపి మిత్ర పక్షాలకు 3644 సీట్లు వస్తాయని సూచించింది. కాంగ్రెస్‌కు ఒక్క సీటూ రాదని అది జోస్యం చెప్పింది. అధిక సంఖ్యాక సర్వేలు కాంగ్రెస్‌కు 01 సీట్లు సూచించగా, చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ వంటి సర్వేలు కొన్ని ఆ పార్టీకి రెండు నుంచి మూడు సీట్లు రావచ్చునని జోస్యం చెప్పాయి.

## 13న ట్రంప్‌తో మోడీ భేట

మొదటి పేజి తరువాయి

మేక్రాన్‌తో భేటీ కానున్నారు. మేక్రాన్‌తో కలిసి కృత్రిమ మేథపై యాక్షన్ సమ్మిట్‌లో పాల్గొంటారని కేంద్ర విదేశాం గ శాఖ కార్యదర్శి మిస్త్రీ తెలిపారు. ఆ సమ్మిట్‌కు మేక్రాన్‌తో కలిసి మోడీ అధ్యక్షత వహించనున్నారని వివరించారు.

అంతర్జాతయ థర్మో న్యూక్లియ ర్ రియాక్టర్‌ను మోడీ సందర్శించనున్నారని, థర్మో న్యూక్లియర్‌తో భారత్ ఇప్పటికే

భాగస్వామిగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇక మే 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు దేశాధినేతలు చర్చించనున్నారు. వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. అదే విధంగా భారత్‌కు అక్రమ వలసదారుల తరలింపు విధానం కూడా చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

అక్రమ వలసదారుల జాబితాలో 487 మంది భారతీయులు...

అమెరికా నుంచి బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి మిస్త్రీ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. సంకెళ్లు వేసి వలసదారులను తరలిస్తున్న తీరుపై అమెరికాకు తమ నిరసన తెలియజేసినట్లు మిస్త్రీ వివరించారు. అక్రమంగా అమెరికా వెళ్లిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి చర్యలు చేపడ్తున్నామన్నారు.

## కేజ్రీవాల్‌ను ఓడించిన బీజేపీ నేత...

## ఎవరీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ?



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించారు. దీంతో ముఖ్యమంత్రి రేసులో ప్రధానంగా ఆయన పేరు వినిపిస్తోంది. కేజ్రీవాల్, పర్వేశ్ వర్మ మధ్య హోరాహోరీగా కనిపించింది. చివరకు పర్వేశ్ వర్మ 4 వేల పైచిలుకు ఓట్లతో న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి విజయం సాధించారు. పర్వేశ్ వర్మ 30,088 ఓట్లు, కేజ్రీవాల్ 25,999 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు కేవలం 4,568 ఓట్లు పడ్డాయి. పర్వేశ్ వర్మ విజయం సాధించిన తర్వాత, మీడియా ఆయనను పలకరించింది. మీరే ముఖ్యమంత్రి అని ప్రచారం సాగుతోందని మీడియా ప్రశ్నించింది. స్పందించిన పర్వేశ్ వర్మ, తమ పార్టీ శాసనసభాపక్షం సమావేశమై ముఖ్యమంత్రిని నిర్ణయిస్తుందని వెల్లడించారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా తమకు అంగీకారమే అన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తలకు, ప్రధాని నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇది నరేంద్ర మోదీ విజయమని వ్యాఖ్యానించారు. ఢిల్లీ ప్రజలు మోదీని పూర్తిగా విశ్వసించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. పర్వేశ్ వర్మ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారు. ఆయన తండ్రి బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ. ఆయన మరో బంధువు నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. పర్వేశ్ వర్మ 1977లో జన్మించారు. ఆయన ఆర్కేపురం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదివారు. కిరోరి మాల్ కాలేజీ నుండి బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేశారు. ఎంబీఏ పట్టభద్రుడైన వర్మ 2013లో రాజకీయ ఆరంగేట్రం చేశారు. మెహ్రౌలి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విజయం సాధించారు. 2014లో వెస్ట్ ఢిల్లీ లోక్ సభ స్థానం నుండి గెలిచారు. 2019లో రెండోసారి అదే నియోజకవర్గం నుండి 5.78 లక్షల మెజార్టీతో గెలిచారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, పర్వేశ్ వర్మ 'రిమూవ్ కేజ్రీవాల్-సేవ్ నేషన్' (కేజ్రీవాల్‌ను ఓడిద్దాం-దేశాన్ని రక్షిద్దాం) అనే ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారంలో భాగంగా అతను ఆమ్ ఆద్మీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముఖ్యంగా, కాలుష్యం, మహిళల రక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తారు.

## మానవ శక్తిని మించింది లేదు... ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ కామెంట్

మొదటి పేజి తరువాయి



నరేంద్ర మోదీ స్పందించారు. మానవశక్తిని మించింది లేదు అంటూ బీజేపీ శ్రేణుల కృషిని కొనియాడారు. అభివృద్ధి గెలిచింది... సుపరిపాలన నెగ్గింది అంటూ ట్వీట్ చేశారు. "బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ సోదర సోదరీమణులందరికీ అభి వందనాలు, శుభాకాంక్షలు. ఎనలేని ఆశీస్సులు, అపారమైన ప్రేమ అందించిన మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి ఢిల్లీ సమ గ్రాభివృద్ధికి పాటుపడతాం. ఏ ఒక్క అంశాన్ని కూడా విస్మరించకుండా ఢిల్లీ ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచే కార్యక్రమంలో ఢిల్లీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని హామీ ఇస్తున్నాను. ఇంతటి భారీ ప్రజా తీర్పుకు బీజేపీ కార్యకర్తలే కారణం. నా బీజేపీ కార్యకర్తలు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమించి ఈ విజయం అందించడం పట్ల గర్విస్తున్నాను. ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు మరింత దృఢంగా అంకితమవుతాం" అని ప్రధాని మోదీ తన ట్వీట్ లో వివరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జెండా ఎగిరింది.. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ దేశ రాజధానిలో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది.. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు.. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు.. చివరకు అదే జరిగింది.. ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అనుకున్నారు ఆ పార్టీ నేతలు.. కానీ.. అసలు పోటీ కూడా ఇవ్వలేకపోయింది.. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ 47 సీట్లలో ఆధిక్యంలో ఉండగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 23 స్థానాల్లో ముందంజలో ఉంది.. కాగా.. ఢిల్లీలో బీజేపీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకోవడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందంటూ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందని ట్వీట్ చేశారు ప్రధాని మోదీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేసింది. ఆప్ ప్రభంజనానికి చెక్ పెడుతూ బీజేపీ ఢిల్లీ పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా పీఎం మోదీ ట్విట్టర్ వేదికగా ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జనశక్తి సర్వోన్నతం.. అభివృద్ధి గెలిచింది, సుసంపన్న పాలన గెలిచింది. ఢిల్లీలోని నా అన్నదమ్ములూ, అక్కచెల్లమ్మలకు చారిత్రక విజయం అందించినందుకు నా వందనం.. అభినందనలు అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు. మీరు అందించిన అపారమైన ఆశీర్వాదం, ప్రేమకు హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ట్వీట్ లో పేర్కొన్నారు. ఢిల్లీలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, ఇక్కడి ప్రజల జీవన విధానంలో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తాం.. ఇది మా హామీ అన్నారు. అదేవిధంగా.. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడుతో సీఎం చంద్రబాబు భేటీ..

మొదటి పేజి తరువాయి




స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేస్తున్నామని అందుకు కేంద్రంతోపాటు నీతి ఆయోగ్ సా కారం కూడా కావాలని కోరారు. వికసిత్ భారత్ 2047 సాధనలో ఏపీ మోడల్ స్టేట్‌గా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా హైదరాబాద్ లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు ఉన్నాయని.. అదే తరహాలో ఏపీలోనూ అత్యుత్తమ విధానాలను అమలు చేయనున్నామని వివరించారు. అలానే ఈ సమావేశంలో బ్లూ ఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, కృత్రిమ మేధ అభివృద్ధిని గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని సీఎం వివరించారు. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షి ంచడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, వనరుల సమీకరణ సహా పలు విషయాల్లోనూ నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషించాలని కోరారు. అందుకోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష జరపాలని అన్నారు. స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం.. నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. సీఎం ప్రతిపాదనలపై సుమన్ బేరీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రానికిది అనుకూల సమయం అని.. అభివృద్ధికి ఆస్కారముందని చెప్పారు. ఏపీ అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ భాగస్వామ్యం కచ్చితంగా ఉంటుందని తెలిపారు. ఇక 30 ఏళ్ల కిందట హైదరాబాద్‌లో చంద్రబాబును కలిసినప్పటి సంగతులను సుమన్ బేరీ గుర్తుచేసుకున్నారు. దేశంలో చాలా మంది సీఎంలున్నా సంస్కరణలను అనుకూలంగా మార్చుకుని ప్రజలకు మేలు చేసిన నాయకుడు చంద్రబాబు అని ప్రశంసించారు. ఐటీకి ప్రోత్సాహం, విమానాశ్రయాలు, ప్రైవేటు విద్యుత్తు ప్లాంట్లు సహా పలు ఆవిష్కరణలకు నాంది పలికారన్నారు. భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఆలోచనలు, పాలసీలు అమలుచేసే నాయకులతో ప్రజల జీవితాలు మారుతాయన్నారు. వాజపేయి హయాంలో అమలుచేసిన సంస్కరణలను అందిపుచ్చుకొని అనేక పాలసీలు తీసుకొచ్చిన చంద్రబాబు ప్రజల జీవి తాలు మార్చారని కొనియాడారు. ఉమ్మడి ఏపీకి సీఎంగా చంద్రబాబు అమలుచేసిన ప్రతి పాలసీని, సంస్కరణలనూ.. ఆ తర్వాత కాలంలో దేశమంతా పాటించిందని సుమన్ బేరీ అన్నారు. మరోవైపు మంగళగిరి ఎయిమ్స్‌లో అందుతున్న వైద్యసేవలను నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీ నేతృత్వంలోని బృందం పరిశీలించింది. ముందుగా ఆయన ఆసుపత్రి ఉన్నతాధికారులు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత పలు విభాగాలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ప్రత్యేక వైద్యసేవలు, సౌకర్యాలు, మౌలిక వసతుల వివరాలను.. ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డిగి తెలుసుకున్నారు. వైద్య, నర్సింగ్ విద్యార్థులకు బోధన గురించి.. వసతి గృహాల గురించి ఆరా తీశారు.

## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ గెలుపు...

## తెలంగాణలోనూ విజయం సాధిస్తాం

హైదరాబాద్ : 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతోందని, రాబోయే రోజుల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిని బట్టి బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఆమ్ ఆద్మీ పార్టీ సుమారు ఇరవై సీట్లకు పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ ఫలితాలపై కిషన్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాబోతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధానిలో సాధించిన ఈ విజయం దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి మంచి ఊపునిచ్చే పరిణామం అని ఆయన అభివర్ణించారు. తెలంగాణలో బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని, వారిని అవమానిస్తోందని విమర్శించారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలింది: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలిందంటూ ఎద్దేవా చేశారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ... ఈ ఘోర పరాజయాల్లో రాహుల్, రేవంత్ రెడ్డిల పాత్ర అమోఘం అంటూ ట్వీట్ చేశారు. "ఇక్కడ (తెలంగాణ) హామీలు అమలు చేయకుండా... ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? మీ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైంది. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన బెడిసికొట్టింది. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణనను మళ్లీ నిర్వహించండి. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడండి. 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసి అప్పుడు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారం చేసుకోండి రేవంత్ రెడ్డి గారూ! లేదంటే... మీరు ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు" అంటూ హరీశ్ రావు తన ట్వీట్ లో పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు... బీజేపీ 23 స్థానాల్లో గెలిచి మరో 28 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ 11 చోట్ల గెలిచి మరో 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## ఢిల్లీ ఫలితాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

అమరావతి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

## ఢిల్లీ ప్రజలు మార్పుకు ఓటు వేశారు: ప్రియాంకాగాంధీ

న్యూఢిల్లీ : 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన ప్రత్యర్థి ఆప్ ను చిత్తు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయింది. వరుసగా మూడోసారి సున్నా స్థానాలకు పరిమితమయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ... ఢిల్లీ ప్రజలు 'మార్పు'కు ఓటు వేశారని చెప్పారు. రాజధాని ప్రజలు మార్పును కోరుకున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఢిల్లీ ప్రజలు విసిగిపోయారని, ప్రస్తుత పరిస్థితిని మార్చాలని అనుకున్నారని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఇక మనం చేయాల్సిందల్లా... మరింత కష్టపడి పనిచేయడమేనని... క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల సమస్యలపై బాధ్యతగా పోరాడాలని చెప్పారు. కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి ప్రియాంకాగాంధీ గెలుపొందిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె మూడు రోజుల పర్యటనకు గాను వయనాడ్ కు వెళ్లారు.

## రేవంత్ మరో సాహసం- కేసీఆర్ అలర్ట్, కీలక మలుపు..!!

మొదటి పేజి తరువాయి



కుల గణన పూర్తి చేయటం తమ భారీ సక్సెస్ గా ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో ఆర్థికంగా కష్టాలు ఉన్నా..రుణమాఫీ, రైతు భరోసా వంటి వాటి అమలు ద్వారా ప్రజల్లో సానుకూలత పెరిగిందనే అంచ నాతో ఉంది. ఇదే సమయంలో రేవంత్ ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత ఉందని ప్రతిపక్ష నేత లు వాదిస్తున్నారు. దీంతో, ప్రజల్లో తన బలం నిరూపించుకునేందుకు రేవంత్ స్థానిక సంస్థల ఎ న్నికలకు సిద్ధం అవుతున్నారు. అటు మాజీ సీఎం కేసీఆర్ తాజా పరిణామాలతో అలర్ట్ అయ్యారు. సమరానికి సిద్ధం తెలంగాణలో స్థానిక సంస్థల పోరుకు రంగం సిద్ధం అవుతోంది. షెడ్యూల్ విడుదల దిశగా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 10న బీసీ రిజర్వేషన్ల పై డెడికేటెడ్ కమీషన్ నివేదిక ఇవ్వనుంది. ఆ వెంటనే బీసీ, ఇతర రిజర్వేషన్ల ఖరారు చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేలా కసరత్తు జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగం గా ఒకే విడతలో మండల, జిల్లా పరిషత్ పోలింగ్ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నా యి. రెండు విడతల్లో పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. పరీక్షలు పరిగణలోకి తీసుకొని మార్చి 17, 18 లోగా ఎన్నికల పూర్తి చేసేలా షెడ్యూల్ ఉంటుందని భావిస్తున్నారు.కసరత్తు రాష్ట్రంలో కొనసాగుతున్న భిన్నమైన రాజకీయ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ స్థానిక ఎన్నికల నిర్ణయం సాహసంగా కనిపిస్తోంది. ఈ నెల 24, మార్చి 3..10వ తేదీల్లో ఎన్నికల తేదీలుగా ప్రచా రం సాగుతోంది. ఎన్నిక నిమిత్తం సిబ్బంది శిక్షణపై ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నెల 10, 12, 15న పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనుండగా, 10వ తేదీలోగా సిబ్బందిని నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. 570 జెడ్పీటీసీ, 5817 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా వెల్లడికి ఆదేశాలు జారీ అయ్యాయి. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను 15న విడుదల కానుంది. ప్రతిష్ఠాత్మకం రాజకీయంగా ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం పైన హైకమాండ్ తో చర్చించారు. కుల గణనతో పాటుగా హామీల అమలు కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో అటు ప్రతిపక్షాలు మాత్రం కాంగ్రెస్ పైన ప్రజల్లో వ్యతిరేకత ఉందని వాదిస్తున్నాయి. ఈ సమయంలో రేవంత్ ఎన్నికలకు సిద్ధం అవ్వటంతో అటు బీఆర్ఎస్ అప్రమత్తం అయింది. రేవంత్ తో పాటుగా బీఆర్ఎస్, బీజేపీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. దీంతో.. రానున్న రోజుల్లో స్థానిక సమరం తెలంగాణలో రాజకీయంగా మరింత ఉత్కంఠగా మారుతోంది.



# ఢిల్లీలో కమలాన్ని వికసించిన ప్రజలకు శంకర్‌పల్లి బిజెపి నేతల ధన్యవాదాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్ పల్లి(జనం రిపోర్టర్ ):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కమలాన్ని వికసించిన ప్రజలకు శంకర్‌పల్లి మండల పార్టీ బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, సీనియర్ నాయకుడు భవాని నందు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ 27ఏళ్ల తర్వాత హస్తినలో అవినీతి సామ్రాజ్యం కూలింది అని చెప్పారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని తెలియజేశారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



ఫిబ్రవరి 8 పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేదోడు అందేలా మేము సైతం అనే కార్యక్రమం ప్రారంభించారు మేము సైతం అనే కార్యక్రమంలో ఫుడ్ కలెక్షన్ మరియు బట్టలు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ ఫుడ్ కలెక్షన్ లో భాగంగా పొదిలికి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మిగిలితేనే కాదు ప్రతి శనివారం స్వయంగా మేమే వండిఇస్తామని ఫౌండర్ కి మాట ఇవ్వడం జరిగింది ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి మంచి భోజనాన్ని అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఆంజనేయులు మరియు రాధ చేతుల మీదుగా పొదిలి కాలేజీలోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న అనేకమంది నిరుపేదలకు పంపిణీ ఇవ్వడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన వారు చల్లంగా ఉండాలని దీవించడం జరిగింది. దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ మిగతావారు కూడా మీ వంతు సహాయంగా నెలకు ఒక్కసారైనా నిరుపేదలకు యాచకులకు భోజనం వసతి కల్పించాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక మీరు పెట్టే ప్రతి మెతుకు దేవునికి చెందుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన... ..టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్



నార్పల(జనం రిపోర్టర్ ):సింగనమల మండలం పరిధిలోని బండమీద పల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి బడమీదపల్లి నాగరాజు గా గుర్తించి వెంటనే సంఘటన స్థలాన్ని నుంచి పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి నాగరాజు కుటుంబానికి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , మరియు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్న యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండారు నారాయణస్వామి వర్ధంతి సందర్భంగా



నార్పల,(జనం రిపోర్టర్ ):శింగనమల నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ తాతగారైన బండారు నారాయణస్వామి వర్ధంతి సందర్భంగా సిద్ధరాంపురం గ్రామంలోని ఆయన ఘాట్ వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు

# శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో




(జనం రిపోర్టర్ ): నేడు కృత్రిమ అవయవాలు పంపిణి కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా ట్రస్ట్ ని మరియు నూతనం గా నిర్మించిన . విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ హాస్పిటల్ భవనం ను సందర్శించటానికి పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ) మరియు శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్ ఎల్ ఎ శ్రీ మతి కోళ్ల లలితకుమారి విచ్చేసారు ఈ కార్యక్రమం లో ఎం, వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అడ్వాన్సడ్ టెక్నాలజీ ని ఎంత వరకు ఉపయోగించాలో అంతవరకు మాత్రమే ఉపయోగించమని పిల్లలు మరియు యువత మొబైల్స్ ఫోన్స్ అలవాటు కు దూరం గా ఉండటం మంచిది అని చెప్పారు. మరియు ట్రస్ట్ చైర్మన్ చేస్తున్న సేవలు ను చూసి చైర్మన్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో సుమారు 35 మందికి కి పైగా కృత్రిమ అవయవాలు పంపిణి, 100 మంది వృద్దులు కు బట్టలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ , వైస్ చైర్మన్ ఫణింద్ర , హాస్పిటల్ మెంబెర్ రత్నాకర్ , ట్రస్ట్ బృందం, యంగ్ ఇండియన్స్ బృందం, యువరాజ్ సింగ్ కేర్ ట్రస్ట్ బృందం పాల్గున్నారు.

# ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ వైసీపీలో చేరిక

## సింగనమల రాజకీయాల్లో కొత్త గాలి:

నార్పల(జనం రిపోర్టర్ )::,సింగనమల నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త పరిణామం చోటు చేసుకుంది.మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ అధికార వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం ఆయన వైసీపీ కండువా కప్పుకున్నారు.

## నియోజకవర్గంలో ఉత్కంఠకు తెర...

శైలజానాథ్ వైసీపీలో చేరికతో సింగనమల రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారనున్నాయి. గత పదేళ్లుగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆయన చివరకు పార్టీ మారడం రాజకీయంగా సంచలనంగా మారింది. 2014, 2019, 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ బలహీనపడినప్ప టికీ,శైలజానాథ్ మాత్రం పార్టీ మారకుండానే కొనసాగారు.అయితే ఇప్పుడు ఆయన వైసీపీలో చేరడంతో నియోజకవర్గ రాజకీయాల్లో పునర్వ్యాఖ్యనం జరుగుతుందని విశ్లేషకులు అంటున్నారు.

## శైలజానాథ్ చేరికపై వైసీపీ, టీడీపీ వర్గాల్లో స్పందనలు...

వైసీపీ నేతలు శైలజానాథ్ చేరికను స్వాగతించారు. ఆయన అనుభవం, ప్రజాదరణ పార్టీకి మేలు చేస్తాయని అభిప్రాయ పడుతున్నారు.అయితే, ప్రస్తుత వైసీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆలూరు సాంబశివారెడ్డి తన భవిష్యత్ రాజకీయ నిర్ణయంపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు.శైలజానాథ్ చేరికతో సాంబశివారెడ్డి వైసీపీని వీడతారా? లేక కలిసి పని చేస్తారా? అనే అంశంపై నియోజకవర్గంలో చర్చ నడుస్తోంది.

## భవిష్యత్ రాజకీయ పరిణామాలు..

సింగనమల నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో సెంటి మెంట్‌గా



నిలుస్తుంది. శైలజానాథ్ వైసీపీలో చేరిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన ఎలాంటి దృష్టి పెడతారు? రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయి?

అన్నదే ఆసక్తికరంగా మారింది.ఆయన అనుచరులు,పాత కాంగ్రెస్ నాయకులు కూడా వైసీపీలోకి తరలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రత్యర్థుల వ్యూహాలు..

టీడీపీ,జనసేన,భాజపా కలిసి ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితుల్లో,శైలజానాథ్ చేరిక వైసీపీకి బలంగా మారుతుందా? **లేదా పార్టీ అంతర్గత పోరును పెంచుతుందా? అనే అంశం ప్రస్తుతానికి హాట్‌టాపిక్‌గా మారింది.**

శైలజానాథ్ చేరికతో సింగనమల రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారబోతున్నాయి.ఈ పరిణామాలు ఎలా మారుతాయో వేచి చూడాలి.

# హస్తిన పీఠంపై బీజేపీ జెండా ఎగురవేసిన నరేంద్రుడి సైన్యం

### ఒక్కొక్కటిగా కమలం గూటికి చేరుతున్న రాష్ట్రాలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నర్వ వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు హస్తిన ఇలా ఒక్కొక్క రాష్ట్రం బీజేపీ ఖాతాలో చేరుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ కోటపై నరేంద్రుడి సైన్యం బాగా వేయడం చరిత్ర ఆత్మ కమని అన్నారు. ఓటమితోచేసేదేమీలేక నిట్టూరుస్తూ కుదేలైన ప్రతిపక్ష పార్టీలు, దిక్కు తోచని స్థితిలో కాంగ్రెస్ ఉందని అన్నారు.నరేంద్రమోడీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిండు అని చెప్పిన గుంపు మేస్త్రీ,ఢిల్లీలో ఆర్భాటంగా ప్రచారం చేసి తెలంగాణలో 6 గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చేసినం అని జూటా మాటలను చెప్పి హస్తిన ప్రజలను మోసం చేయాలనీ, తెలంగాణ రైతుల శ్యాపనార్థాలతో హస్తినకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రికి ఢిల్లీ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడమే కాకుండా,గాడిద గుడ్డు రూపంలో గుండు సున్నానే ఇచ్చారని ఎద్దేవా చేశారు.విశ్వ గురువుగా శ్రీ నరేంద్ర మోడీగారిని ప్రపంచ దేశాలు కొనియాడుతుంటే, నాకు ఎదురే లేదని, నన్ను ఓడించాలంటే మోడీ మళ్లి జన్మించాలని విర్రవీగి,లిక్కర్ స్కాములో, అవినీతి స్కాములో ఇరుక్కుపోయిన శ్రీ కేజ్రీవాల్ గారు ఓటమి చవి చూసి ఇంటిబాట పట్టారు.బి ఆర్ ఎస్ నాయకులతో లిక్కర్ దోస్తాన్ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి గుణపాఠం చెప్పిన హస్తిన ఓటర్లు.ఢిల్లీలో బీజేపీని గెలిపించింది రాహుల్ గాంధీ గారు అని బీజేపీ గెలుపుపై చవకబారు మాటలు మాట్లాడిన కే టీ ఆర్ గారూ తెలంగాణాలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీకి కూడా గుండు సున్నానే వచ్చింది కదా, అంటే బీజేపీని గెలిపించింది బి ఆర్ ఎస్ పార్టే అని అనుకోవాలా, మీ అహంకారపూరితమైన మాటలవల్లే తెలంగాణాలో మీ పార్టీకి పుట్టగతులు లేకుండా పోయినయ్, మీ బాటలో నడిచిన ఆమ్ ఆద్మీ పార్టీకి హస్తిన ప్రజలు చరమ గీతం పాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఈ విజయాన్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

# శాంతి నగరంలో ఆధార్ క్యాంపు



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయతీ శాంతి నగరంలో శనివారం మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్,లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఆదేశాలు మేరకు ఆధార్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని 72బూత్ ఇంచార్జి అద్దేపల్లి చిన్నారావు దగ్గరుండీ పర్యవేక్షించారు ఈ క్యాంపు కార్యక్రమంలో 1 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు,సంబంధిత దస్తారాలతో ఆధార్ కార్డులో డేటాఫ్ బర్త్ మార్పు,పేర్లు మార్పు,ఆధార్ కి ఫోన్ నెంబర్ లింకు,జిల్లా మార్పు ఇలా పలు అంశాలపై మార్పులు చేర్పులు చేయడం జరిగిందని ఆధార్ క్యాంపు సిబ్బంది తెలిపారు.

# గ్రామస్తుల దాహార్తి తీరుస్తున్న నార్లవరం సర్పంచ్



వేలేరుపాడు (జనం రిపోర్టర్ ):వేలేరుపాడు మండలం నార్లవరం పంచాయతీ కొత్తూరు గ్రామంలో గత మూడు రోజులుగా మంచినీటి పథకం మోటారు మరమ్మతులకు గురైంది, ఇది తెలుసుకున్న సర్పంచ్ రంగమ్మ ట్యాంకర్లతో గ్రామస్తులకు నీటిని సరఫరా చేస్తున్నారు,దీనితో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది

# ఢిల్లీలో బిజెపి విజయం పై ఆత్మకూరులో బిజెపి శ్రేణుల సంబరాలు



ఆత్మకూరు వనపర్తి ప్రతినిది(జనం రిపోర్టర్ ):భారతదేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలో శనివారం బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొని ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ను మట్టి కల్పించి బిజెపి విజయం సాధించిందని అశోక్ భూపాల్ అన్నారు. దేశంలో ఒక్కో రాష్ట్ర బిజెపి కైవసం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ తమ్మాలి విజయ్ విష్ణువర్ధన్ రెడ్డి అనిల్ కుమార్ గౌడ్ మండ్ల సూరి గారు వెంకట్ రాములు ఆనంద్ కావలి మల్లేష్ గారు,ఎద్దుల ఎల్లన్న, ఆంజనేయులు ముదిరాజ్ గారు, కిసాన్ మోర్చా అధ్యక్షులు మహేందర్ రెడ్డి , వడ్డే నరసింహ ,కొండాపురం రాము , సమ్మద్, వెంకట్ రాములు , బాలకృష్ణ, రాము , బాలు ,లక్ష్మణ లక్ష్మణ్ యాదవ్ సాయి యాదవ్, బాలరాజు, నీలా రెడ్డి, భాస్కర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్



రాజవొమ్మంగి,రంపచోడవరం(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రంపచోడవరం మండలం పెద గెద్దాడ తదితర ప్రాంతాల్లో ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా విజయభాస్కర్ వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత మోహన్,సలాది,అడబాల బాపిరాజు,సిద్దా వెంకన్న,ముర్ల అన్నారం,తీగల రాజారావు,అన్నిక అప్పారావు,కడబాల సూరిబాబు,తీరందాసు వీరబాబు,పత్రి బాలు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు కె రవిబాబు,అన్నిక గంగరాజు, ఎన్ మణికంఠ,సిహెచ్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని బాజీ బాబా దర్గా దగ్గర ఏపీ స్టేట్ వోక్స్ బోర్డ్ సమక్షంలో మరియు భక్తుల సమక్షంలో మరియు జనం పేపర్ రిపోర్టర్ . జనం దినపత్రిక మరియు క్రైమ్ న్యూస్ ఛానల్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది వక్ఫుబోర్డ్ సభ్యులు మాట్లాడుతూ జనం దినపత్రిక మరియు




క్రైమ్ న్యూస్ ఛానల్ దినదినం అభివృద్ధి చెంది మనుషుల మనసులు గెలుచుకొని ఈ పోటీ ప్రపంచం లో పోటీపడి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయాలని వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు దగ్గరయ్యేలాగా జనం పేపర్. మరియు క్రైమ్ న్యూస్ అభివృద్ధి చెందాలని కోరుకుంటూ జనం పేపర్ మరియు క్రైమ్ న్యూస్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ప్రజలకు దగ్గర అవ్వాలని భక్తుల సమక్షంలో మా చేతుల మీదుగా జనం పేపరు మరియు క్రైమ్ న్యూస్ క్యాలెండర్ ని ఆవిష్కరించటం సంతోషంగా ఉందని బాజీ బాబా దర్గా ఒక స్పోర్ట్స్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పై ప్రజలకున్న విశ్వాసానికి డిల్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

## బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు.మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా డిల్లీ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం రిలే దీక్షలు




అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మండల కేంద్రంలోని దుంపాయికుంటలో పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రిలే దీక్షలు చేపట్టారు.ఈ రిలే దీక్షలకు హాజరైన సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి ఎం డి జబ్బార్ దీక్షలో కూర్చున్న నాయకులకు లబ్ధిదారులకు పూలదండలు వేసి రిలే దీక్షలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుంపాయి కుంట లో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1997లో అప్పటి మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి హయాంలో 300 మంది పేద లకు పట్టాలు ఇచ్చి 27ఏండ్లు




అవుతున్న పొజిషన్ చూపెట్టక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. గత రెండున్నర సంవత్సరాలనుండి సిపిఎం ఆధ్వర్యంలో దుంపాయికుంట లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ వాకిటి శ్రీహరి కి ఎన్నో సార్లు సమస్య ను విన్న వించిన పేద చెవిన పెడుతున్నారని ఆరోపించారు. విమర్శించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ తహసిల్దార్ల నిర్లక్ష్యం తో విసుగు చెంది ప్రత్యక్ష పోరాటం లో భాగంగా 8.9.తేదీలలో రిలే దీక్ష లు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 10 నతహసీల్దార్ కార్యాలయం ముట్టడి కి పిలుపునిచ్చినట్లు తెలిపారు.వెంటనే కొత్త పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపాలని అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిఇవ్వాలని డీమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అనంతమ్మ,తిరుమల శ్రీను,మంజుల,సులోచనమ్మ, మహిముదా ,వసంత, అంజి,పెంటన్న,మసన్న అరుణ్ విజయ్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం ఢిల్లీలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. సోదరుడు వాకిటి శేషగిరితో కలిసి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యల పరిష్కారం పై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ కు సంబంధించిన పెండింగ్ విషయాలపై చర్చించారు. సంగంబండ ప్రాజెక్టు పరిధిలో దశాబ్దాల నుంచి పెండింగ్ లో ఉన్న బండరాయి సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సైతం చేపట్టాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అనారోగ్యంతో గడుఓకుర్తి మాజీ సర్పంచ్ చలుముర్తి నాగేశ్వరరావు మృతి



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని గడుఓకుర్తి పంచాయతీ మాజీ సర్పంచ్ చలుముర్తి నాగేశ్వరరావు గత కొంత కాలం నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని పేరాల్సిస్ స్ట్రోక్ రావడంతో రాజమండ్రి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించడం జరిగిందని తెదేపా మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు తెలిపారు పార్థీవ దేహాన్ని వారి స్వగ్రామమైన గొబ్బలమడుగు తీసుకువెళ్లారని ఆదివారం ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ మూడు పర్యాయాలు తెదేపా పార్టీ తరపున సర్పంచ్ గా గెలిచారని, ప్రస్తుతం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఉన్నారని చెప్పారు చలుముర్తి నాగేశ్వరరావు అస్తమయం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు వారి కుటుంబ సభ్యులకు స్థానిక,మండల ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# శంకర్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా బిజెపి సంబరాలు: పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): శంకర్‌పల్లి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కమలాన్ని వికసించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ శంకర్‌పల్లి మండల, మునిసిపల్ కేంద్రంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరిపారు. ఈ క్రమంలో బాణాసంచా కాల్చి, ప్రజలకు స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని పేర్కొన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బిజెపిని ఆదరించారన్నారు. 27ఏళ్ల తర్వాత హస్తినలో అవినీతి సామ్రాజ్యం కూలిందని తెలియజేశారు. ఈ ఎన్నికల్లో ఆప్ పార్టీని లిక్కర్ స్కామ్ వ్యవహారం పూర్తిగా దెబ్బతీసిందని వ్యాఖ్యానించారు. మొత్తం 70 సీట్లలో 50 సీట్లకు పైగా సాధించింది. 12 ఏళ్లపాటు ఢిల్లీని పాలించిన ఆప్ అధికారానికి దూరమైంది. 27 ఏళ్ల తర్వాత బిజెపి ఢిల్లీలో అధికారం చేపట్టబోతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మాజీ అధ్యక్షులు బసగళ్ల రాములు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, గాజుల గూడెం నర్సింలు, సానికె ప్రవీణ్, వెంకటేశం, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, జోగు నరసింహులు, భవాని నందు, పండిత్ రావు గౌడ్, లోకేష్, వీరేందర్, రామిరెడ్డి, సింహం రాజు, సంజీవరెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చాలా గొప్పలు చెప్పుకుంటుంది ...

## బి ఆర్ ఎస్ గవర్నమెంట్ లో ప్రొసీడింగ్ వచ్చిన టెండర్ అయినా పనులను ఎందుకు ఆపారు సమాధానం చెప్పాలి.

## నవాబుపేట్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంతన్నోల్ల దయాకర్ రెడ్డి..!!








వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):మాది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటారు కదా ...టెండర్ అయిన పనులు ఆపడమా ప్రజా ప్రభుత్వంఎన్నో రోజుల నుంచి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ముబారక్పూర్ వయా గుబ్బడి పత్తేపూర్, గంగ్యడా మీదుగా నవాబు పేట్ వెళ్లడానికి గల రోడ్డు పెండింగ్ లో ఉంది. ప్రజలకు రవాణా సౌకర్యం కొరకు స్థానిక ఎమ్మెల్యే ఈ గ్రామాలను మరిచినారు .ముబారక్ పూర్ బ్రిడ్జి ప్రారంభం చేసి ఈ రెండు పక్కల సిసి రోడ్డు లేదు .మరియు మండలంలో పులుమామిడి నుంచి వయా ఎల్లకొండ ముబారక్పూర్ రోడ్లు లేవు .వట్టిమీన పల్లి నుండి నవాబ్ పేట్ మండల కేంద్రము నుండి రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారయ్యింది...ఎక్మామిడి గ్రామ పరిధిలో నుండి వికారాబాద్ వెల్లె రోడ్డు అధ్వానంగా తయారైంది.మాదిరెడ్డి పల్లి నుండి పులిమామిడి రోడ్డు కంకర తేలి ప్రజలు రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు...చించల్పేట్ గ్రామానికి వచ్చే రోడ్డు గుంతల మయంగా తయారయ్యింది..చిట్టిగిద్ద... ఆర్కతల...ఇలా మండలంలో అన్ని గ్రామాలకు వెళ్ళే రోడ్లు అన్ని గుంతల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు...స్థానిక ఎమ్మెల్యే కి మండలంలో చాలా గ్రామాలకు రోడ్లు లేవు ..ఈ రోడ్లు స్థానిక ఎమ్మెల్యే కి ప్రజల ఓట్లు తప్ప ప్రజల అవసరాలు అభివృద్ధి కనపడదా. వర్షాలు పడితే గ్రామాల నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేదు .. నవాబు పేట్ మండల గ్రామ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. త్వరలో రోడ్ల నిర్మాణం పై బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతాం.. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.

# 10 లక్షల ఎంపీ నిధులతో నాగారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో మండలానికి అధిక నిధులు - జిల్లా దిశా కమిటీ మెంబర్ "వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ధరూర్ (జనం రిపోర్టర్ ):ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో 10 లక్షలుఎంపీ నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వికారాబాద్ కాంసెన్సీ ఇన్చార్జి వడ్ల నందు ఆధ్వర్యంలోభారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ "కొండా విశ్వేశ్వర్ రెడ్డి" కి ప్రత్యేక ధన్యవాదాలుబిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కానుకగా ఇచ్చిన చేవెళ్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో 10 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ "వడ్ల నందు", మండల అధ్యక్షులు రాజు నాయక్, ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షులురాజేందర్ గౌడ్, రమేష్, గోవర్ధన్ రెడ్డి తదితరులు.



# తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోడపాటి సుబ్బారావు





పెదకాకాని (జనం రిపోర్టర్ ): ఎంపికైన సీనియర్ జర్నలిస్ట్ బోడపాటి సుబ్బారావులి గారికి పెదకాకాని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మండే వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని సమాజం కోసం నైతిక విలువలను కాపాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి,జర్నలిస్టుల అభివృద్ధికి,అండగా ఉండి సమాజానికి న్యాయం జరిగించాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బురదగుంట.కాళిదాసు,మంచాల. రాజు,కనపర్తి.ప్రభుదాసు, పిల్లి.చంద్రసతీష్ ,జొన్నకూటి.దానియేలు, జొన్నకూటి.అనిల్ ,పిల్లి.నారాయణ,కనపర్తి.రాజు,లింగంగుంట.అశోక్, మండే.వరుణ్ రావు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# : గర్భవతులకు భోజనం , సదుపాయం



సింగనమల,(జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శనివారం వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచన మేరకు బీసీ హాస్టల్ వార్డెన్ మస్తాన్. సాయి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్. వైద్య సిబ్బంది దివ్య. శైలజ. టిడిపి నాయకులు సి వెంకటేశు. శంకర్. విజయ్. చిన్న లింగన్న. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండల కేంద్రంలోని చౌరస్తాలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన నవాబుపేట్ మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబు పేట్ (జనం రిపోర్టర్ ):కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడంపై కాంగ్రెస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు నవాబ్ పేట్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు కులగనను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం- ఎస్సీ కుటుంబాలలో వెలుగులు నింపిన సీఎం రేవంత్ రెడ్డి-ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, నవాబుపేట్ మండల ఉపాధ్యక్షుడు మీనాపల్లి శివప్రసాద్, యాదగిరి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎజాస్,బసవ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ టిప్పు సుల్తాన్, యూత్ కాంగ్రెస్ మండల సెక్రటరీ పాండురంగారెడ్డి,జాఫర్ మైనార్టీ సెల్ సరూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు మల్కయ్య, నాగిరెడ్డిపల్లి వెంకట్,పరమేష్,వెంకటేశం, ఉదయ్ కుమార్, శివకుమార్,వసంత్,రాజు, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో గడుఓకుర్తి మాజీ సర్పంచ్ చలుముర్తి నాగేశ్వరరావు మృతి



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని గడుఓకుర్తి పంచాయతీ మాజీ సర్పంచ్ చలుముర్తి నాగేశ్వరరావు గత కొంత కాలం నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని పేరాల్సిస్ స్ట్రోక్ రావడంతో రాజమండ్రి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించడం జరిగిందని తెదేపా మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు తెలిపారు పార్థీవ దేహాన్ని రాజమండ్రి నుంచి వారి స్వగ్రామమైన గొబ్బలమడుగు తీసుకువెళ్లారని ఆదివారం ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ మూడు పర్యాయాలు తెదేపా పార్టీ తరపున గడుఓకుర్తి పంచాయతీకి సర్పంచ్ గా గెలిచారని, ప్రస్తుతం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఉన్నారని చెప్పారు చలుముర్తి నాగేశ్వరరావు అస్తమయం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు వారి కుటుంబ సభ్యులకు స్థానిక,మండల ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# అమరచింతలో బిజెపి కార్యకర్తల సంబరాలు



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ ఆదికాంతో విజయం సాధించిన నేపథ్యంలో అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు శనివారం సంబరాలు జరుపుకున్నారు. మాజీ కౌన్సిలర్ బిజెపి మండల అధ్యక్షురాలు డాక్టర్ మంగా లావణ్య ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బిజెపి జండా కట్ట వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. బిజెపి జండాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహి. అనంతరం పట్టణ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగ లావణ్య మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో ఒక్కో రాష్ట్రం బీజేపీ చేతిలోకి వెళ్తున్నాయని ఇది బిజెపికి ప్రజల పట్ల ఉన్న నమ్మకమని ఆమె అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణను కూడా బిజెపి కైవసం చేసుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం సీనియర్ నాయకులు మేర్వ రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, మంగ అంజి, నరాల నారాయణ, వాటర్ శ్రీనివాస్ యాదవ్, విజయ్ యాదవ్, అనిల్ కుమార్, రాకేశ్ శెట్టి, నరాల సిద్దు రాములు, వంశీ, లడ్డు సత్తి, రాములు తో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీని అనగదొక్కి.. గులాబీ జెండాకు జై కొట్టిన జనం..!!

**వికారాబాద్ జిల్లా బీజేపి పార్టీ కార్యదర్శి సారా జగన్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ఫిబ్రవరి 8 (జనం రిపోర్టర్)నవాబుపేట్ మండల కేంద్రంలో చౌరస్తాలో ఈరోజు ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో గెలిచి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్బంగా బిజెపి శ్రేణులు అనంతరం బీజేపీ శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు జిల్లా కార్యదర్శి సారా జగన్ మాట్లాడుతూ....బీజేపీ కి జై కొట్టిన ఢిల్లీ ప్రజలుఅప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లుఢిల్లీ ప్రజలకు నా ప్రత్యేక ధన్యవాదా ఇది ప్రజాస్వామ్య విజయం....! మీ మద్దతుతో ఢిల్లీ భవిష్యత్తు మరింత అభివృద్ధి చెందుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ తోనే మేమంతా అని చాటిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఢిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అలాగే కాంగ్రెస్ పార్టీ చేయిని విరిచేసారని బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్ అన్నారు ఈ కార్యక్రమంలో.... భారతీయ జనతా పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు, బి జె వై ఎం అధ్యక్షులు శ్రీహరి గౌడ్,సీనియర్ నాయకులు లక్ష్మన్,మానికంటారెడ్డి,మహేందర్ రెడ్డి చింత శ్రీకాంత్,కావాలి నర్సింలు,ప్రభాకర్ చారీ,న్యాలం సాయి,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుంటూరు రేంజ్ ఐ.జి. ఆదేశాలు బేఖాతార్ పలుమార్లు దివ్యాంగులు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి అని పోలీస్

**అధికారులకు వినతి. స్పందించిన అధికారులు**

**నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా**






వేటపాలెం ఫిబ్రవరి 8 (జనం రిపోర్టర్ ) : గుంటూరు రేంజ్ ఐ.జి. సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఆదేశాలు బేఖాతార్ చేస్తున్నారు అని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా అన్నారు. పదే పదే వినతి పత్రలు ఇచ్చినస్పందించడం లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ పలు పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగులకు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం చెబుతున్నా చర్యలు తీసుకోవటం లేదు.గతంలో పలువురు పోలీస్ అధికారులను కోరాము. గత కొన్నేళ్లుగా పలు పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చినప్పుడు వీల్




చైర్లు, ర్యాంపులు కానీ లేకపోవ డంతో శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పై విషయాలను గుంటూరు రేంజ్ ఐజి గారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించిన సౌత్ కోస్టల్ గుంటూరు రేంజ్ ఐ.జి. సర్వ శ్రేష్ఠ త్రిపాఠి అన్ని పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగులకు అనుకూ లమైన వాతావరణాన్ని కల్పించి దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయమని ఆదేశించారు. ఆదేశాలు జారీ చేసి నెలలు గడుస్తున పలు పోలీస్ స్టేషన్ పరిధిలో దివ్యాంగులకు ఎటువంటి వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. గుంటూరు రేంజ్ ఐ.జి ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతార్ చేసారు అని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగులకు ర్యాంపులు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచటంలో పోలీస్ అధికారుల అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. బాపట్ల జిల్లాలలోని దివ్యాంగుల హక్కుల చట్టం రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి శాఖలో ఒక అధికారిని దీనిలో సభ్యులుగా చేర్చి కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నియమించటం జరిగింది. ఇప్పటికైనా ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుపరచాలని లేనిపక్షంలో ఏపీ డీ.జీ.పీ. వారికి ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.

# గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సి.అర్.పి వ్యూహం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):శనివారము వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( ఐ డి ఓ సి ) లో వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఏర్పాటు చేసిన సి.అర్.పి మహిళలతో మాట్లాడారు. మహిళా సంఘాల బలోపేతం కు సి ఆర్ పి వ్యూహం కార్యక్రమం జిల్లా లో ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రం లో మన ప్రాంతం లో సి.అర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.అర్.పి.వ్యూహం మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.అర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక గ్రూప్ లో ముగ్గురు చొప్పున 15 బృందాలు, 45 మంది మహిళలు జిల్లా లో ధరూర్, దోమ, వికారాబాద్, మర్పల్లి, మోమిన్పేట్ మండలా లో మహిళా సంఘాలకు సి.అర్.పి.లు జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన గ్రామాలకు వెళ్లి మహిళలకు అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఆర్.పి.లు, లద్దక్ ,జార?ండ్, చతీష్ ఘడ్, త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని, వికారాబాద్ జిల్లా లో కుడా మహిళలకు అవగాహనా కలిపించాలని అన్నారు. గ్రామాలలో మహిళలకు అప్పులు, పొదుపుల పై, అవగాహనా కలిపించాలని అన్నారు.ఈ సమావేశములో జిల్లా గ్రామీణ అభివృది అధికారి శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఎ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# గృహ హింస కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు.. కుటుంబ సభ్యులందరినీ కేసుల్లోకి లాగొద్దన్న ధర్మాసనం..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):వరకట్న వేధింపుల కేసులో అత్త చెల్లెలు, ఆమె కుమారుడిపైనా కేసునిర్దిష్ట ఆధారాలు లేకుండా మూకుమ్మడిగా అందరినీ ఈ కేసుల్లో ఇరికించడం తగదని సూచనఇరుగు పొరుగు వారిని కూడా కేసుల్లో ఇరికించాలన్న ధోరణి పెరిగిపోతోందని ఆందోళనఇది కుటుంబ వ్యవస్థను, బంధాలను దెబ్బతీస్తుందన్న ధర్మాసనంఅత్త చెల్లెలు, ఆమె కుమారుడిపై కేసు కొట్టివేతగృహ హింస కేసుల్లో నిందితుడి కుటుంబ సభ్యులందరినీ భాగస్వామ్యం చేయడం తగదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇలాంటి కేసుల్లో నిందితుడి కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగు వారిని ఇరికించాలనే ధోరణి పెరుగుతోందని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. తనకు అండగా నిలవలేదనో, భౌతిక దాడి జరుగుతుంటే అడ్డుకోకుండా చూస్తూ ఉన్నారన్న కోపంతోనో ఇలాంటి కేసుల్లో వారిని కూడా ఇరికిస్తున్నారని గెడ్డం ఝాన్సీ వర్సెస్ తెలంగాణ రాష్ట్రం కేసులో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. వరకట్న వేధింపుల కేసులో భర్త, ఆయన కుటుంబ సభ్యులతోపాటు అత్త చెల్లెలు, ఆమె కుమారుడిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. అత్త చెల్లెలు, ఆమె కుమారుడిపై కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టులోని ఏకసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం.. వారు కూడా వేధింపులకు పాల్పడ్డారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని అత్త చెల్లెలు, ఆమె కుమారుడి (పిటిషనర్)పై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేస్తూ, పై వ్యాఖ్యలు చేసింది. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన బాధితురాలి భర్తపై మాత్రం భువనగిరి ట్రయల్ కోర్టు విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. నిర్దిష్టమైన ఆరోపణలు లేకుండా నిందితుడి కుటుంబ సభ్యులందరినీ మూకుమ్మడిగా కేసుల్లో భాగస్వామ్యం చేయడం తగదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కాబట్టి ఇలాంటి కేసుల్లో ఫిర్యాదులు, అభియోగాలు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై నిర్దిష్టంగా ఉంటేనే వారిపై విచారణ జరపాలని పేర్కొంది. అంతే తప్ప కుటుంబ సభ్యులందరినీ మూకుమ్మడిగా ఇరికించడమంటే గృహ హింస చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని స్పష్టం చేసింది. నిరాధార ఆరోపణలు కుటుంబ వ్యవస్థ, బంధాలు, అనుబంధాలను దెబ్బతీస్తాయని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

# నియోజకవర్గంలోని 42 మంది బాధితులకు సీఎం సహాయ నిధి సుమారు రూ.38 లక్షల 98 వేల 135 రూపాయలు



**చెక్కులు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి**

**పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది : తంగిరాల సౌమ్య**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ(జనం రిపోర్టర్ ):8:రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం నందిగామ నియోజకవర్గంలోని 42 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.38 లక్షల 98 వేల 135 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలోని మహిళా శిశుసంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రం లోని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బేటీ బచావో బేటీ పడావో అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):మహిళా సాధికారత బృందం నుండి జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం గురించి వివరించడం జరిగింది. విద్యార్థులకు లింగ సమానత్వం( జెండరీ క్వాలిటీ) కోసం వీడియోలు ద్వారా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం , బాల్య వివాహ నిరోధక చట్టం, చిల్డ్రన్ హెల్ప్ లైన్ 1098, గురించి



వివరించడం జరిగింది. సమాజంలో ప్రతి అమ్మాయిని రక్షించుకునే బాధ్యత అబ్బాయిల పైన కూడా ఉందని వివరించడం జరిగింది. ఈ సందర్భంలో ఫైనాన్షియల్ లిటరసి రాందాస్, మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన అనే పథకం గురించి వివరించడం జరిగింది. జెండర్ స్పెషలిస్టు బాబు, మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి వివరించడం జరిగింది.సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, మహిళా హెల్ప్లైన్ 181 గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పేరుపాలెం సౌత్ లో ఉచిత మెగా వైద్య శిబిరం



మొగల్తూరు ఫిబ్రవరి 8 జనం రిపోర్టర్ :మండలం లోని పేరుపాలెం సౌత్ గొన్నాబత్తుల కళ్యాణ మండపం నందు శనివారం గొన్నా బత్తుల చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ ఫౌండర్ గొన్నాబత్తుల ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా రెండో ఏడాది గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీమతి నందిని తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు డాక్టర్లు పదిమంది చే వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# అంతర్వేది భక్తులకు ప్రసాద వితరణ



నర్సాపురం, ఫిబ్రవరి 8 జనం రిపోర్టర్ :నర్సాపురం నుండి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్తున్న భక్తులకు శనివారం నర్సాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. స్టీమర్ రోడ్ పంటిరేవు వద్ద సబ్ జైల్ ఎదురుగా ఉదయం నుండి పులిహోర, కేసరి ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుంటి స్వరూప నియామకం

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు గౌరవం లభిస్తుంది**



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన గౌరవాన్ని అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కు తగిన గుర్తింపు,గౌరవం లభిస్తుందని నూతనంగా నియామకమైన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ అన్నారు.మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున గుంటి స్వరూప శ్యామ్ ను జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ నియామాకాపత్రాన్ని అందజేశారు.అనంతరం స్వరూప శ్యామ్ మాట్లాడుతూ....చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం అదేశాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,అందరికి ప్రభుత్వ పథకాలు అందేలా పని చేస్తూ,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలను అత్యధికంగా చేర్పించడంలో కీలకపాత్ర పాత్ర వహించి పార్టీ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొంటు పార్టీ బలోపేతానికి కృషి చేసిన సందర్బంగా మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర న్యాయకత్వం గుంటి స్వరూప శ్యామ్ సేవలను గుర్తించి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తనని నియమించారని స్వరూప శ్యామ్ అన్నారు.ఈ నియామ్మకానికి సహకరించిన చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా.మెడిపెల్లి సత్యం కి,రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు కి,జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న కి అలాగే కాంగ్రెస్ నాయకులందరికి పేరు పేరునా స్వరూప శ్యామ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన నర్సంపేట పోలీసులు



వరంగల్ (జనం రిపోర్టర్) నర్సంపేట నియోజకవర్గం కమ్మపల్లి గ్రామంలో 08.02.2025 రోజున విశ్వసనీయ సమచారం ప్రకారం కమ్మపల్లి గ్రామంలోని రాయపురి కట్టయ్య తండ్రి: మల్లయ్య ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినారని తెలియగా అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా జెసిబి సహాయం రాయపురి కట్టయ్య కమ్మపల్లి గ్రామం, ప్రస్తుతం శాంతినగర్ నర్సంపేట, వేణు గోపాల్ వరంగల్, గడ్డం నరేందర్ కమ్మపల్లి గ్రామం, గొడుగు నగేష్ మొండ్రాయి గ్రామం,





కన్నెబొయిన పెద్ద రాజు మొండ్రాయి గ్రామం, కసంమల నరేష్ నాచినపల్లి గ్రామం, తుమ్మ వినోద్ కుమార్ శివాలయం గుడి కాశిబుగ్గ వరంగల్, నాంపల్లి రామ కృష్ణ కొత్తూర్ జెండా హన్మకొండ, బిక్షపతి వరంగల్, శ్యాం మరికొంత మంది కలిసి తేది: 08.02.2025 రోజున తెల్లవారు జామున 00.10 గంటల నుండి 02.30 గంటల వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడు నందు గుప్త నిధుల కోసం జేసిబి సహాయంతో తవ్వకాలు చేయగా మండల గిర్దవార్ అయిన మొహమ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇట్టి తవ్వకాలకు ఉపయోగించిన ఒక జెసిబి మరియు నిందితుల యొక్క ఒక కారు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయనైనది .నర్సంపేట్ మండల పరిదిలో అవరైన గుప్త నిధుల కొసం తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తిసుకోబడును.

## విజయనగరం కాలనీలో దొంగల హల్ చల్



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టణంలోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి ఫిబ్రవరి 03 వ తేదీన హుస్నాబాద్ లో వారి అత్తమ్మ చనిపోగా ఇంటికి తాళం వేసి హుస్నాబాద్ వెళ్లడం జరిగింది.తిరిగి 7 వ తేదిన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది.అనుమానం తో లోపలికి వెళ్లి చూడగా హాలులో, బెడ్‌రూమ్‌లో సామాన్లు చిందరవందరగా పడి ఉండి , బెడ్ రూమ్ లో ఉన్న బిరువాలో గల బంగారు బ్రాస్లేట్, ఉంగరం, రెండు జతల వెండి పట్ట గోలుసులు, కొంత నగదు మొత్త%శీ% విలువ రూ:96000/- వేలు దొంగలించినట్లు సామల తిరుపతి పిర్యాదు చేశారు.ఈ మేరకు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష కేసు నామోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.ఎవరైన ఇల్లు వదిలి వేరే ఊరికి వెళ్ళవలసి వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లగలరు దీని ద్వారా పోలీసులు ఆ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపారు.

## నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను తనిఖీ చేసిన సివిల్ సప్లయ్ శాఖా బృందం



వరంగల్ (జనం రిపోర్టర్ ): రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖా ఆదేశానుసారం దేవేందర్ సింగ్ చౌహాన్, ఐపీఎస్ కమిషనర్ అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాను ప్రకారం , సివిల్ సప్లై అండ్ విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్



శశిధర్ రాజ్ రిటైర్డ్ ఎస్పి అధ్వర్యంలో నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను సివిల్ సప్లయ్ శాఖా బృందం సభ్యులు అయిన ప్రభాకర్, ఓఎస్డి, శ్రీధర్ ఓఎస్డి , శ్రీధర్ రెడ్డి డి.ఎస్.పి, పాండారి సిఐ రాఘవేందర్ ,వసంత కుమార్ కలిసి రైస్ మిల్లులను తనిఖీ చేసి వారికి తగు సూచనలు చేసినారు, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై ఖటిన చర్యలు ఉంటాయని తెలియపర్చినారు.ఇట్టి తనిఖీల్లో నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ నర్సంపేట ఎస్సైలు రవికుమార్ అరుణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గురుదక్షిణ సంస్థ లో ఘనంగామండల నిశాంత్ అంజలి దంపతుల వివాహ దినోత్సవం వేడుకలు



వరంగల్ (జనం రిపోర్టర్)గురుదక్షిణ స్వచ్ఛంద సేవా సంస్థ దాతల సహాయం తో ప్రతీ రోజు వందల మందికి నిత్యాన్నదానం చేయడం జరుగుతుందిఈ దంపతులు గత మూడు సం లుగా సంస్థ కు సహాయం సహాకారం అందచేస్తున్నారు వారి కూతురు యశ్విక పుట్టినరోజు ను పురస్కరించుకొని మహోన్నత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది నిర్వాహకులు మరియు ఆహారం పొందిన బాధితులు అంజలి నిశాంత్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రోడ్డు పక్కన ఉండే అనాధలు వృద్ధులు, వికలాంగులు, మతిస్థిమితం లేనివారు, ఒక్కపూట భోజనం కోసం ఎదురు చూసేవారు, రోజువారీ కూలీలు, ప్రయాణికులు, బాటసారులు అనేకమంది కి భోజనం పెడుతున్నాము ఈ సేవలో రోజురోజుకి భోజనం ఎక్కువ



మొత్తంలో అవసరం అవుతుంది కావున దాతలు మీ కుటుంబం లో జరిగే కార్యక్రమం ఏదైనా కనీసం 10మంది నుండి 100 మందికి భోజనం పెట్టుటకు మీకు తోచిన సహాయం మీ స్థోమతకు తగినంత మందికి భోజనం పెట్టుటకు వస్తురుపేనా లేదా ఆర్థికంగా సహాయం అందించి ఈ నిత్యాన్నదానం కొనసాగుటకు సహకరించగలరని కోరుకుంటున్నామునిర్వాహకులుధనలక్ష్మి -శ్రీనివాస్ 7382873955, 9391343822 ఈ నంబర్ లను సంప్రదించగలరు.

# విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్-2కే25.

పొన్నూరు(జనం రిపోర్టర్ ):ఘనంగా "వాయిస్ ఆఫ్ విజ్ఞాన్" మ్యాగజైన్ ఆవిష్కరణ.ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15 లక్షల నగదు బహుమతులను అందజేశారు. మన కలలను సాకారం చేసుకోవడానికి సంకల్ప బలంతో పాటు నిజాయితీ కూడా ఉండాలని సినిమా డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ) అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ) మాట్లాడుతూ మనం జీవితంలో ముందుకు వెళ్లాలంటే అల్లరితో పాటు క్రమశిక్షణ కూడా ఉండాలన్నారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లిపోండని విద్యార్థులకు సూచించారు. మీ సంకల్పంలో నిజాయితీ ఉంటే అనుకున్నది తప్పకుండా జరిగి తీరుతుందన్నారు.మిమ్మల్ని మీరు నిరూపించుకోండి : 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్







పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్‌జీవితంలో మొదటగా మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలని 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ అన్నారు. తాను పారాలింపిక్స్‌లో పతకం సాధించడానికి తల్లిదండ్రులు, కోచ్‌లు ఎంతగానో ప్రోత్సాహం అందిచారని తెలియజేసారు. జీవితంలో ఎప్పుడు కూడా మీ ప్రయత్నాన్ని విరమించుకోవద్దని విద్యార్థులకు సూచించారు. తాను 10వ తరగతి నుంచి స్పోర్ట్స్ జర్నీను ప్రారంభించానని వెల్లడించారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో 7వ స్థానంలో నిలిచినప్పుడు 6 నెలల పాటు కుంగుబాటుకు గురయ్యానని పేర్కొన్నారు. దానిని నుంచి త్వరగా కోలుకుని 2024 పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో దేశానికి బ్రాంజ్ మెడల్ తీసుకురాగలిగానన్నారు.మహోత్సవ్‌తో విద్యార్థులకు నూతన అనుభవం : వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్)విజ్ఞాన్స్ మహోత్సవ్ ద్వారా విద్యార్థులకు నూతన అనుభవం పొందే అవకాశం లభించిందని వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్) అన్నారు. అంతేకాకుండా లీడర్‌షిప్ మరియు టీమ్ వర్క్ నేర్చుకోవడం, వివిధ కళా మరియు సాంకేతిక రంగాలలో మెరుగుదల, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ పెరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నృత్యం, పాటలు, డ్రామా, ఫ్యాషన్ షో లాంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను వెలుగులోకి వస్తాయన్నారు. క్రీడలు %-% క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, మరియు ఇతర క్రీడలు విద్యార్థులలో స్పోర్ట్స్‌మాన్‌షిప్‌ను పెంపొందిస్తాయన్నారు. ఘనంగా "వాయిస్ ఆఫ్ విజ్ఞాన్" మ్యాగజైన్ ఆవిష్కరణ..విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు,



జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లు, అవగాహన ఒప్పందాలు, సెలబ్రటీ ఇంటర్వ్యూలు, అతిథి ఉపన్యాసాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ఇండస్ట్రీ ప్రముఖుల ఉపన్యాసాలు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్లు, స్నాతకోత్సవాలు, ఫెస్టలు, స్పోర్ట్స్, స్టూడెంట్స్ యాక్టివిటీ క్లబ్స్, ఇతర సామాజిక కార్యక్రమలు వంటి వాటిని సమూహారంగా ఒకచోటికి చేర్చి విద్యార్థులకు అందజేయడమే లక్ష్యంగా రూపొందించిన " వాయిస్ ఆఫ్ విజ్ఞాన్ " మ్యాగజైన్‌ను అతిథులు ఆవిష్కరించారు.విజ్ఞాన్ మహోత్సవ్ 2కే25 విజేతలు..జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. మహోత్సవ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ జట్లు నిలిచాయి. మహిళల వాలీబాల్‌లో జీఈసీ కాలేజ్ ( మొదటి స్థానం ), ఎస్వీసీఈ ( రెండోస్థానం ) సాధించాయి. బాస్కెట్‌బాల్‌లో కేఎల్‌యూ (మొదటి స్థానం ), మోహన్‌బాబు యూనివర్సిటీ (రెండోస్థానం ) సాధించాయి. కబడ్డీలో వీఎన్ఆర్ వీజేఐటీ ( మొదటి స్థానం ), ఎస్వీసీ ( రెండోస్థానం )లో నిలిచాయి. ఖోఖోలో అనురాగ్ యూనివర్సిటీ ( మొదటి స్థానం ), జీ.నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీ ( రెండోస్థానం ) నిలిచాయి.వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు...మహోత్సవ్‌లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన వందకుపైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. 50వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.15 లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## ప్రజల మనసును ఆకర్శిస్తున్న మిస్టర్ చాయ్ గణేష్ ..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట మండలం కేంద్రంలోని ప్రజలను ఆకర్షించే టీ,కాఫీ, మసాలా ఇలాచీ, జింజర్, ఏది కావాలన్నా .. నోరూరించే మిస్టర్ చెయ్ వర్షాలు పలకరించగానే ఘుమఘుమలాడే టీ తాగుతూ వేడి వేడిగా ఏదైనా స్నాక్ తింటే బాగుంటుందని మనసు లాగుతూ ఉంటుంది.సరిగ్గా ఈ ఆలోచన నుంచే పుట్టుకొచ్చింది మిస్టర్ చాయ్, మసాలా, ఇలాచీ, జింజర్ ఒకటేంటి మీకు నచ్చే ఫ్లేవర్‌లో టీతో పాటు.. నోరూరించే చిరుతిళ్ళను అందించే చాయ్ మీ ముందుకు వచ్చి ఆగితే ఎలా ఉంటుంది అందుకు అన్ని విధాలు డిపాజిని అందించే మిస్టర్ చాయి

## గుడుంబా,బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినతి పత్రం



వరంగల్ (జనం రిపోర్టర్) కలెక్టరేట్ వరంగల్ అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటసార బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ కి వినతి పత్రం అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా ప్రతినిధులు ఈరోజు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ సత్య శారద ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ద్వారా వరంగల్ జిల్లాలో నర్సంపేట డివిజన్లోని ఆరు మండలాల పరిధిలో గుడుంబా నాటు సారా మరియు బెల్ట్ షాపులు అధికంగా అక్రమంగా సాగుతున్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద కి వినతిపత్రం ద్వారా అందించడం జరిగింది ముఖ్యంగా నల్లబెల్లి మండలంలో మండల పరిధిలో నాటు సారా మరియు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి యువత నర్సంపేట డివిజన్లోని అక్రమంగా గుడుంబా నాటు సారా తయారు చేస్తూ ఏరులై పారుతుంటే యువత మద్యానికి బానిసై వారి జీవితాలు వారి నాశనం చేసుకుంటున్నారని దీంతో తల్లిదండ్రులు కూలినాలు చేసుకొని జీవించే ప్రజలు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ఆర్థికంగా నష్టపోతున్నారు ముఖ్యంగా అంతేకాక మద్యానికి బానిసై వారు మత్తులో మహిళలపై లైంగిక వేధింపులు దాడులు అత్యాచారాలు కుటుంబ కలహాలు మరియు యువత మత్తులో వృద్ధులైన మహిళలపై లాంగిక దాడులు పెదింపులు మహిళా అత్యాచారాలు కుటుంబ మరియు యువత మత్తులో చిత్తయి మైనర్ బాలికలపై అత్యాచారాలు చైన్ స్మోకింగ్ కు పాల్పడుతున్నారని ముఖ్యంగా సమాజానికి పట్టుకొమ్మలైన యువత పూర్తిగా చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని వీరి ఆగడాలను అరికట్టాలకు పలుమార్లు ఎక్సైజ్ శాఖ పోలీసులకు మరియు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ బెడ్ షాపులకు మరియు గుడుంబా నరసారా యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 24 గంటలు బెల్ట్ షాపులు నడుపుతున్నారని వరంగల్ జిల్లా మేజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ద్వారా దృష్టిలో ఉంచుకొని మహిళలపై అత్యాచారాలకు మైనర్ బాలికల అత్యాచారాలకు చైన్ స్మోకింగ్ కారణమైన బెల్టు షాపు యజమానులపై మరియు గుడుంబా నాటు సారా గుడుంబా అమ్మే వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని నిరుపేద ప్రజలను యువతను చెడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఆవేదన వ్యక్తం చేస్తూ గుడుంబా నాటు సారా బెల్ట్ షాప్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేద వ్యక్తం చేస్తూ మాట్లాడారు.

## బీసీ సమాజ్ తిప్పడంపల్లి నూతన గ్రామ కమిటీ ఎన్నిక



ఆత్మకూర్ వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ): ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి గ్రామంలో బీసీ సమాజ్ నూతన కమిటీనీ శనివారం మండల అధ్యక్షులు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ గౌరవ అధ్యక్షులుగా తిరుపతయ్య, అధ్యక్షులుగా శివన్న, ఉపాధ్యక్షులుగా రాములు, తిరుపతయ్య ,ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా రాజు, కార్యదర్శులుగా శ్రీను, శివ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల పక్షాన నిరంతరం పోరాడాలని, అన్ని స్థానాలలో బీసీలను నిలబెట్టి గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాండురంగ యాదవ్, తిప్పడం పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణం



శంకరపట్నం (జనం రిపోర్టర్ ):శంకరపట్నం, శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణం శనివారం భూదేవి, నీలాదేవిలతో వేద పండితులు కనుల పండుగగా నిర్వహించారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామస్తులు వరుదు తరపున పుస్తె మట్టలు తీసుకురాగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు . గుట్టపై నిర్మించిన కళ్యాణ మండపంలో భూదేవి, నీలాదేవిలతో వేద పండితులు వేద మంత్రోచనాల నడుమ కళ్యాణ తంతు జరిపించారు. కొత్తగట్టు గ్రామముతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు . భక్తులకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో కళ్యాణం తిలకించేందుకు కూర్చునేందుకు స్వామియణాలు ఏర్పాటు చేయకపోవడంతో నిలుచునే కళ్యాణాన్ని వీక్షించేందుకు ఇబ్బందులు పడ్డారు. ఆలయ పాలకవర్గంపై విమర్శలు చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ , మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ఈవో సుధాకర్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి , ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు

# ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో... కేటీఆర్‌కు మంత్రి కొండా సురేఖ కౌంటర్

**కేటీఆర్ నుండి అలాంటి ప్రకటన ఆశ్చర్యాన్ని కలిగించిందన్న మంత్రి**

**మీ మోదీ అంకుల్ గెలుపులో మీ సోదరి కీలక పాత్ర పోషించిందని ఎద్దేవా**

**నెక్స్ట్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌కు చురక**




**హైదరాబాద్, :**మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించిన మీ సోదరి కవితను అభినందించాలని మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో బీజేపీ గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీయేనని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. కేటీఆర్ నుండి ఇలాంటి ప్రకటన తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 2019, 2024 లోక్ సభ ఎన్నికలలో కరీంనగర్ నుండి బీజేపీ గెలిచిందన్నారు. అలాగే మీ సోదరి కవిత నిజామాబాద్ లోక్ సభ స్థానం నుండి ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ విషయాలను గుర్తుంచుకొని మాట్లాడాలన్నారు. మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు మీ సోదరిని అభినందించాలని మద్యం కేసును ఉద్దేశించి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగానికి మించిన వారు ఎవరూ లేరని లోక్ సభ ఎన్నికల ఫలితాల ద్వారా మోదీకి అర్థమయ్యేలా రాహుల్ గాంధీ చేశారని పేర్కొన్నారు. వారి నాయకత్వం మీ కుటుంబానికి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని పదవిని కట్టబెట్టేందుకు సహాయపడిందన్నారు. అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సున్నాతో తుడిచిపెట్టుకుపోయిందని విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రభావాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేయవద్దని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా వెనుకాడుతోందని చురక అంటించారు. నిజంగా అర్హులైన వారిని అభినందించడం మరిచిపోవద్దని, కనీసం నెక్స్ట్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ దీన స్థితి చూస్తే జాలేస్తోంది: కిషన్‌రెడ్డి



హైదరాబాద్:పన్నెండేళ్లుగా ఢిల్లీకి పట్టిన గ్రహణం వీడిందని,రాజకీయాల్లో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా కేజ్రీవాల్ మారారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కిషన్‌రెడ్డి శనివారం(ఫిబ్రవరి8) మీడియాతో మాట్లాడారు.'ప్రజల తీర్పుతో కేజ్రీవాల్ నెత్తికి ఎక్కిన అహంకారం దిగింది. ప్రజలు ఒక్కసారి డిసైడ్ అయితే రాహుల్,కేసిఆర్,కేజ్రీవాల్ ఎవరైనా ఓటమి చెందక తప్పదు. ఢిల్లీలో కాంగ్రెస్ దీన స్థితి చూసి జాలేస్తోంది. రాహుల్ నాయకత్వం చేపట్టాక వారికి వచ్చిన ఓటములను కంప్యూటర్ ద్వారా లెక్కించడమే సాధ్యమవుతుంది. రాహుల్ డైమండ్ డకౌట్ అయ్యారు. ఢిల్లీలో కాంగ్రెస్ డబుల్ హ్యాట్రిక్,డబుల్ డక్ కొట్టింది. ఢిల్లీ తీర్పుతో కేజ్రీవాల్ లిక్కర్ స్కాం నిందితుడని అక్కడి ప్రజలు తీర్పు ఇచ్చారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు గుండు సున్నా వచ్చింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారం.ఆప్ ఓటమిలో ప్రధాన పాత్ర లిక్కర్ స్కామ్‌దే.తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఎలా అధికారంలోకి వచ్చారో కేటీఆర్ చెప్పాలి.అన్న హజారే ఉద్యమంలో అరవింద్ కేజ్రీవాల్ కలుపు మొక్క'అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రేషన్‌కార్డుల పోర్టల్‌కు బ్రేక్.. కారణమిదే




హైదరాబాద్:తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్(ఈసీ)కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్లైన్‌లో రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు ఈసీ బ్రేక్ వేసింది.రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కోసం ఆన్‌లైన్‌లో ఇటీవలే పౌరసరఫరాల శాఖ ఒక ప్రత్యేక పోర్టల్ ఓపెన్ చేసింది.రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడంతో పోర్టల్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలని ఈసీ శనివారం(ఫిబ్రవరి 8) ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈసీ ఆదేశాలతో రేషన్ కార్డుల ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణను ప్రభుత్వం వెంటనే నిలిపివేసింది.కాగా, తెలంగాణలో జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించింది.కొత్తగా రేషన్‌కార్డుకు అర్హత పొందిన వారి జాబితాలను కూడా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కాగా, తెలంగాణలో ప్రస్తుతం టీచర్లతో పాటు గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వం ఎలాంటి కొత్త స్కీమ్‌లను అమలు చేయరాదన్న నిబంధనలున్నాయి. దీనిలో భాగంగానే రేషన్‌కార్డుల పోర్టల్‌ను నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది.

# ఆప్ ఓటమి.. ఢిల్లీ సచివాలయం సీజ్





ఢిల్లీ: ఢిల్లీలో ఆప్ ఓటమితో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. సచివాలయం నుంచి ఒక్క ఫైల్ కూడా బయటకెళ్ల కూడదంటూ సచివాలయ అధికారులకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశపెడతామని కూడా మోదీ తెలిపారు. ఫైల్స్, రికార్డ్స్ భద్రతపరచాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీపై 27 ఏళ్ల అనంతరం కాషాయ జెండా ఎగిరింది. ఆమ్ ఆద్మీ పార్టీ హ్యాట్రిక్ కల హ్యాట్రిక్ కల నెరవేరలేదు. బీజేపీ పైచేయి సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమయ్యాయి. తాజా సమాచారం మేరకు 70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాల్లో బీజేపీ, 23 స్థానాల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 47 శాతం ఓట్ షేర్ సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, మంత్రులు ఘోర ఓటమి చవిచూశారు.

# అంతుపట్టని హస్తిన ఓటరు మనోగతం



ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుంది? రెండున్నర దశాబ్దాలుగా అధికారం అందని ద్రాక్షగా మారిన కమలనాథులను ఈసారైనా ఢిల్లీ ఓటర్లు కరుణిస్తారా? లేక వరుసగా మూడోసారి కూడా ఆమ్‌ఆద్మీ పార్టీనే అందలం ఎక్కిస్తారా? డబ్బయ్ సీట్ల ఢిల్లీ అసెంబ్లీకి బుధవారం జరిగే పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో తెలియాలంటే మరో నాలుగు రోజులు వేచి ఉండాల్సిందే. ఆమాటకొస్తే ఢిల్లీ ఓటరు మనోగతాన్ని అంచనా వేయడం అంత సులభం కాదు కూడా. వారి మనసులో ఏముందో కనిపెట్టడం కాకలుతీరిన రాజకీయ పరిశీలకులకు కూడా ఒక పట్టాన అర్థం కాదనేందుకు పదేళ్ల క్రితం జరిగిన ఎన్నికలను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అప్పట్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కు పట్టం కట్టిన హస్తిన ఓటరు, అనూహ్యంగా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాడు. ఐదేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 62 సీట్లలో ఆప్‌ను గెలిపించిన ఓటర్లు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం ఏడు పార్లమెంటరీ స్థానాలనూ కమలానికే కట్టబెట్టారు. అందుకనే ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉత్కంఠ రేకెత్తిస్తూ ఉంటాయి. మూడు ప్రధాన పార్టీలు బరిలో ఉన్నా పోటీమాత్రం ఆప్, బిజెపిల మధ్యేనన్న సంగతి ఢిల్లీలో ఎవరినడిగినా చెబుతారు. 2013కు ముందు వరుసగా పదిహేనేళ్లపాటు దేశ రాజధానిని ఏలిన కాంగ్రెస్, ఆప్ ఆవిర్భావంతో తెరమరుగైంది. పూర్వవైభవం కోసం పాకులాడుతున్న ఆ పార్టీ ఈసారి ఎన్నికల్లో సాధించే సీట్లకంటే, ఎవరి ఓట్లను చీలుస్తుందనే అంశమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జనాభాలో 67 శాతం మంది మధ్యతరగతివారే కావడంతో వారి ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు ప్రధాన పార్టీలు రెండూ వీలైనన్ని ఉచిత హామీలను గుప్పిస్తూ ప్రచారాన్ని హోరెత్తించాయి. బిజెపి తరఫున కేంద్ర మంత్రులతోపాటు ప్రధాని మోడీ సైతం పలు సందర్భాల్లో ఆప్ నేతల అవినీతి, కేజ్రీవాల్ నిర్మించుకున్న 'అద్దాల మేడ' వంటి అంశాలను ఎన్నికల ప్రచారంలో ప్రధానాస్త్రాలుగా మలచుకున్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను మినహాయింపు కల్పించడం ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి వేసిన ఎత్తుగడగా విపక్షాలు ఇప్పటికే దుమ్మెత్తిపోస్తున్నాయి. కేజ్రీవాల్ సైతం ఇడిని ఉసిగొల్పి తనను కేంద్రంలోని పెద్దలు జైలుపాలు చేశారంటూ ఓటర్ల సానుభూతిని పొందే ప్రయత్నం చేశారు. అంతటితో ఆగకుండా, యమున నీటిని కలుషితం చేయడం ద్వారా ఎన్నికలల్లో ఆప్‌ను బద్నాం చేసేందుకు హర్యానా ముఖ్యమంత్రి కుట్ర పన్నారంటూ ధ్వజమెత్తి, బిజెపి నేతలను ఆత్మరక్షణలో పడవేసేందుకు ప్రయత్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గర్భిణులకు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారితో సహా పేదలకు ఉచిత కరెంటు.. ఇలా ఒకటేమిటి, అమలు సాధ్యాసాధ్యాలను పట్టించుకోకుండా అన్ని పార్టీల నేతలూ హామీలను గుమ్మరించారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా ఉంటూ, ఢిల్లీ బరిలో కత్తులు దూసుకుంటున్న ఆప్, కాంగ్రెస్‌ల వల్ల చివరికి కమలనాథులే లాభపడతారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఆప్ నేతలను వెంటాడుతున్న అవినీతి ఆరోపణలు కూడా ఎన్నికల్లో ఆ పార్టీపై ప్రతికూల ప్రభావాన్ని చూపే ప్రమాదం లేకపోలేదు. బిజెపి విషయానికొస్తే, గతంతో పోలిస్తే ఢిల్లీలో ఆ పార్టీ బాగా పుంజుకున్న మాట వాస్తవం. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతమైన పక్షంలో కమలనాథుల విజయం నల్లేరుపై నడకేనని చెప్పవచ్చు. అయితే, కేజ్రీవాల్‌కు సరిసమానమైన నేత లేకపోవడం ఆ పార్టీకి పెద్ద లోటు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ ఈసారి ఉనికి కోసం తాపత్రయపడుతోంది. అయినా ఉచిత హామీలు ఇవ్వడంలో మాత్రం వైరి పక్షాలకు ఏమాత్రం తీసిపోలేదు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న నానుడి తరహాలో అవినీతి వ్యతిరేక పోరాటంతో వెలుగులోకి వచ్చి, అధికారాన్ని చేపట్టిన ఆమ్ ఆద్మీ పార్టీపై అదే అవినీతి ముద్ర వేసి అధికారంనుంచి దింపేందుకు బిజెపి చేసిన ప్రచారం ఏమాత్రం ఫలించిందో చూడాలన్నా, తనతో సహా పలువురు పార్టీ నేతలను జైలుపాలు చేసి, అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కమలనాథులు కుట్రలు పన్నారన్న కేజ్రీవాల్ ప్రచారం ఎంతవరకూ పనిచేసిందో చూడాలన్నా ఈ నెల 8 వరకూ వేచి ఉండక తప్పదు మరి!

# సామాజిక న్యాయానికి ముందడుగు



భారత దేశం అనాదిగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో కూరుకుపోయినది. ఇందులో షెడ్యూల్డ్ కులాలను అట్టడుగు స్థాయిలో ఉంచారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు నిరాకరించబడి అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు. వీరి ఉన్నతకై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్‌సి)59 ఉపకులాలు ఉన్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. వీరిలో జనాభాపరంగా అత్యధికంగా ఉండి వెనుకబడ్డ కులం మాదిగ వర్గం. మాదిగ కులాన్ని వివిధ రాష్ట్రాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాలలతో పోలిస్తే మాదిగ జనాభా అధికం. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఈ విషయాన్నీ పలు కమిషన్లు కూడా చెప్పాయి. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. మంద కృష్ణ మాదిగ, కొందరు మాదిగ మేధావుల నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్రరాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింపచేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. ఇటీవల స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ %ఐం% దేవీందర్ సింగ్ కేసులో గతంలోని తీర్పును పునః సమీక్షించి ఆగస్టు 1, 2024న ఎస్‌సి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది. ఈ తీర్పు 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్‌సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని చెప్పింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. వాస్తవంగా మాలలు ఎక్కువ ఆంధ్రలో ఉన్నారు. చారిత్రకంగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్న ఆంధ్రలో వీరు విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచుకున్నారు. నైజాం పరిపాలనలో ఉన్న మాదిగలు మాత్రం చర్మకార వృత్తికే పరిమితమై వెనుకబడ్డారు. ఇప్పటికీ వీరు గ్రామాల్లో పారిశుద్ధ్య వృత్తిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిగలు కన్నా తక్కువ ఉన్న మాలల రిజర్వేషన్‌లలో మెజారిటీ వాటాను కోరుకోవడం ఎంత వరకు సబబు? సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సైతం అసెంబ్లీలో వర్గీకరణను అమలు చేస్తామనీ ప్రకటించారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించడంతో ఎస్‌సి వర్గీకరణపై సమగ్ర అధ్యయనం కోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ నివేదికను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. దీన్ని కేబినెట్ ఆమోదించడంతో అసెంబ్లీలో చర్చ జరిగింది. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌సిలు 52.5 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో మాదిగలు 33 లక్షల కాగా, మాలలు 19 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ వీరు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో వెనుకబడ్డారు. ప్రస్తుతం ఎస్‌సిలోని జనాభా ప్రాతిపదికన మాదిగలకు 10%, మాలలకు 4%, మిగతా ఉప కులాలకు ఒక శాతం కేటాయించాలని మాదిగ ఉపకులాలు ప్రతిపాదించాయి. ఎస్‌సి వర్గీకరణ కమిషన్ ఎస్‌సిలను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూపు -1 లో మొత్తం కులాలు 15 వీరికి రిజర్వేషన్ 1 శాతం, గ్రూపు- 2 లో మొత్తం కులాలు 18 వీరికి రిజర్వేషన్ 9 శాతం, గ్రూపు- 3 లో మొత్తం కులాలు 26 వీరికి రిజర్వేషన్ 5 శాతం కేటాయించారు. గ్రూపు -1 లో సంచార జాతులు, గ్రూపు- 2 లో మాదిగ ఉపకులాలు, గ్రూపు- 3 లో మాల ఉపకులాలు ఉన్నట్టు కమిషన్ తెలుస్తోంది. ఆ దిశగా వర్గీకరణను అమలు చేయడం ఆహ్వానించదగ్గ విషయం. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్‌సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కాలి. ప్రభుత్వ పథకాలలో, కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్‌సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కాలి. అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుంది. ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లకు రోజురోజుకు గండిపడుతుంది. ఈ క్రమంలో రిజర్వేషన్ ఈ ఉపయోగం కూడా తగ్గిపోతా వున్నది. ఈ క్రమంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఎస్‌సిలకు రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచాలి. అప్పుడే వారి సాధికారిక చర్యలు జరుగుతాయి. మరోవైపు వర్గీకరణ పోరుతో రాష్ట్రం లో మాల, మాదిగల మధ్య విమర్శలు కూడా తీవ్ర స్థాయికి చేరాయి. దీంతో ఈ రెండు కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరిగిపోయాయి. రాజకీయ చైతన్యం కలిగి, రాజకీయాల్ని ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్న ఈ కులాలు విమర్శలు చేసుకోవడం ప్రమాదకరం. దీంతో దళిత చైతన్యం, విముక్తి పోరాటం నీరుగారిపోతుంది. ఈ అసంఘటితత్వం వలన బహుజన రాజ్యాధికార కల నెరవేరదు.

# పేదల సంక్షేమంపై కేంద్రం నిర్లక్ష్యం



కేంద్ర ప్రభుత్వం ఇదివరకు ఎన్నడూ లేని రెట్టింపు ఉత్సాహంతో విడుదల చేసిన బడ్జెట్‌లో మొత్తం మధ్యతరగతికి పన్నురహిత ప్రయోజనం కలిగించి ప్రశంసలు గొంది. అయితే బ్యూరోక్రాటిక్ డాక్యుమెంట్లు బయటపెట్టిన ఆర్థిక చిత్రాన్ని పరిశీలిస్తే దిగువ తరగతుల సంక్షేమానికి అవసరమైన కీలకమైన అంశాలపై ప్రభుత్వం నిర్లక్షం వహించిందని తెలుస్తోంది. మొత్తం ఆర్థిక వ్యవస్థ విధానాల్లోని సూచికల్లో ఒకటి ఆహార ద్రవ్యోల్బణం. విధాన నిర్ణేతలు దీనిపైనే తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దేశంలోని ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తే 2024 జులైలో 5.4 శాతం, ఆగస్టులో 5.6 శాతం వరకు ద్రవ్యోల్బణం కనిపించింది. అదే ఏడాది సెప్టెంబర్ నాటికి అమాంతంగా 9.2 శాతానికి పెరిగిపోవడం ఆందోళన కలిగించింది. ఈ అత్యదిక ఆహార ద్రవ్యోల్బణం కొనుగోలుశక్తి అంతగాలేని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పప్పు ధాన్యాలు, సంబంధిత ఉత్పత్తుల ధరలు 2022 ఆగస్టు నుంచి రెండేళ్లుగా 7 నుంచి 17 శాతం స్థాయిలో స్థిరంగా ఉన్నప్పటికీ, 2023 జూన్‌లో 10 నుంచి 21 శాతం స్థాయిలో పెరగడం ప్రారంభించాయి. అదే విధంగా 2023 జులై నుంచి కూరగాయల ధరలు 20 శాతం కన్నా ఎక్కువగానే అమాంతంగా పెరుగుతున్నాయి. 2024 సెప్టెంబరు నుంచి ఖాద్యతైలాలు (వంట నూనెలు) కొవ్వుపదార్థాల ధరలు 2.5 శాతం వరకు పెరిగాయి. ఈ అస్తవ్యస్త పరిస్థితుల్లోనూ పేదలు తమకు వచ్చే ఆదాయంలో 70 శాతం ఆహారానికి ఖర్చు పెడుతున్నారు. అర్బన్ ఏరియాల్లో ఉండేవారు ఆహారం కోసం తమ ఆదాయంలో సరాసరిన 40% ఖర్చుపెడుతున్నారు. అదే గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తి తన ఆదాయంలో 48% ఆహారం కోసం వెచ్చిస్తున్నాడు. ఇక దిగుమతి అవుతున్న ద్రవ్యోల్బణం ముఖ్యంగా ముడిచమురు, పప్పుదినుసులు, ఖాద్యతైలాలు వంటివి బలహీనమైన రూపాయి మారకం కారణంగా ఆహార ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఈ మేరకు ధరల స్థిరీకరణ కావాలంటే మార్కెట్‌లోకి ప్రభుత్వం జోక్యం చేసుకోవడం అవసరం. ఇదిలా ఉండగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆహార సబ్సిడీకి నిధుల కేటాయింపు తగ్గించారు. 202425 బడ్జెట్‌లో రూ. 2,05,250 కోట్లు కేటాయించగా, ఈసారి 202526 బడ్జెట్‌లో రూ. 2,03,420 కోట్లు కేటాయించారు. అంటే ఆహార సబ్సిడీకి నిధుల కేటాయింపు 0.89 శాతం తగ్గింది. అదే విధంగా గ్రామీణాభివృద్ధికి కేటాయింపు కేవలం 0.38 శాతం లేదా రూ. 1009 కోట్లు మాత్రమే పెంచింది. 2024 25 లో రూ. 2,65,808 కోట్లు కేటాయించగా, 2025 26లో రూ. 2,66, 817 కోట్లు కేటాయించింది. ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడానికి ఈ కీలకమైన రంగానికి కేటాయింపులు కుదించుకుపోయాయి. యువతకు ఉజ్వల భవితవ్యాన్ని చేకూర్చే అత్యంత ముఖ్యమైన రంగాల్లో విద్యకు కూడా కేటాయింపులు కంటితుడుపుగా ఉన్నాయి. కేవలం 2.4 శాతం మాత్రమే నిధులు పెంచారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 1,25,638 కోట్లు కేటాయించగా, ఈసారి 2025 26 బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్లు కేటాయించారు. అంటే అదనంగా కేవలం రూ. 3012 కోట్లు మాత్రమే పెంచడమైంది. ఈ చాలీచాలని నిధులతో ద్రవ్యోల్బణం ఏమాత్రం సర్దుబాటు కాదు సరికదా, ప్రతికూల పరిణామాలకు దారితీస్తాయి. ప్రభుత్వం నిర్వహించే విద్యాసంస్థలు నిధుల కొరతతో అల్లాడే పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా చైనా సవాలును ఎదుర్కోవడం అసాధ్యం అవుతుంది. సామాజిక సంక్షేమానికి కేటాయింపులు 6.28 శాతం వరకు భారీగా (రూ. 56,501 కోట్లు నుంచి రూ. 60,052 కోట్లు) పెరిగాయి. ఆరోగ్యానికి 10.11 శాతం పెంచారు. రూ. 89,287 కోట్లు నుంచి రూ.98,311 కోట్లు వరకు పెంచారు. ఇది కాస్త ద్రవ్యోల్బణ ప్రభావాన్ని నియంత్రించ గలుగుతుంది. ఈశాన్య ప్రాంతాలకు నాయకత్వం వహిస్తున్నామని బిజెపి చెప్పుకొంటున్నప్పటికీ నిధుల కేటాయింపులో మాత్రం నిర్లక్షం వహించడమైంది. ఈ ప్రాంతాల అభివృద్ధికి 202425 లో రూ. 5900 కోట్లు కేటాయించగా, 202526 లో రూ. 5915 కోట్లు మాత్రమే కేటాయించారు. రేఖామాత్రంగా 0.25 శాతం పెంపు కనిపించింది. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలుగా ప్రగల్భాలు ప్రచారం చేస్తున్నప్పటికీ, ఆర్థిక మంత్రి సీతారామన్ వ్యవసాయ రంగంలో రైతులకు ప్రయోజనం కలిగించడానికి అనేక పథకాలు వెల్లడించినప్పటికీ, నిధుల కేటాయింపులో పెంపుదల 12.9 శాతం వరకే కనిపిస్తుండటం గమనించదగినది. ఇవన్నీ ఇలా ఉండగా, సైంటిఫిక్ విభాగాలకు ఈసారి భారీగానే 70.08 శాతం వరకు నిధుల కేటాయింపు జరగడం విశేషం. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 32,736 కోట్ల వరకు కేటాయింపులు జరగ్గా, ఈ ఏడాది బడ్జెట్‌లో అమాంతంగా రూ. 55,679 కోట్లు కేటాయించారు. సైన్సు పరిశోధనలకు ప్రభుత్వం ప్రోత్సాహం భారీగా అందించాలన్న లక్ష్యం పెట్టుకోవడం ఎంతైనా ముదావహం. ముఖ్యంగా ప్రపంచంలో అత్యంత ఆధునిక సాంకేతికత ఆవిష్కరణలు విస్తరిస్తున్న సమయంలో దానికి తగ్గట్టు మన దేశంలో కూడా వినూత్న పరిశోధనలు జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా నగరాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) కి భారీగా నిధులు కేటాయింపు జరిగింది. గత ఏడాది రూ. 82,577 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 96,777 కోట్లు కేటాయించారు. ఇదే క్రమంలో ఇంధన రంగానికి నిధుల కేటాయింపులో 18 శాతం పెరుగుదల కనిపిస్తోంది.

## వికసిత్ భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది




న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ ఆధిక్యమిచ్చిన ఓటర్లకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'జనశక్తి ప్రధానమైనది. అభివృద్ధి గెలుస్తుంది. సుపరిపాలన విజయం సాధిస్తుంది. 'ఏబిజెపి4ఇండియాకు చారిత్రాత్మక ఆదేశమిచ్చిన ఢిల్లీలోని నా ప్రియమైన సోదర సోదరీమణులకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. మీ ఆశిర్వాదాల్ని మేము వినమ్రంగా, గౌరవంగా స్వీకరిస్తాము. ఢిల్లీని అభివృద్ధి చేయడంలో, ప్రజల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడంలో, వికసిత్ భారత్‌ను నిర్మించడంలో ఢిల్లీ ప్రధాన పాత్ర పోషించేలా చేయడంలో మేము ఎటువంటి రాయిని వదిలిపెట్టబోమని హామీనిస్తున్నాము' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపు కారణమైన ఆ పార్టీ కార్యకర్తలను చూసి తాను గర్వపడుతున్నాని మోడీ పేర్కొన్నారు.

## ఆప్ ఓడిపోవడంపై కేజ్రీవాల్‌ని నిందించిన అన్నా హజారే



అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర) : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం దిశగా దూసుకెళుతోంది. 70 స్థానాల్లో బిజెపి ఇప్పటికే 46 స్థానాల్లో ముందంజలో ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న ఆప్ కేవలం 25 సీట్లకే పరిమితం కానుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆప్ ఓటమికి కేజ్రీవాల్ కారణమని సామాజిక కార్యకర్త అన్నాహజారే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే ఆమ్‌ఆద్మీ పార్టీ లిక్కర్ అండ్ మనీ కేసు వివాదంలో ఆప్ పార్టీ చిక్కుకోవడం కూడా ఓటమికి కారణమేనని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడుతూ.. 'గత కొన్నేళ్లుగా ఆప్‌నే ఢిల్లీ అధికారంలో ఉంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో అభ్యర్థి వ్యక్తిత్వం, వారి ఆలోచనలు గెలుపుపై ప్రభావం చూపుతాయి. అలాంటివారే ఎన్నికల్లో పోటీ చేస్తే వారికెలాంటి ఢోకా ఉండదని గెలిచే అవకాశం ఉంటుందని చాలా కాలంగా చెబుతున్నాను. కానీ నా మాటల్ని ఆప్ నేతలు వినలేదు. ప్రధానంగా లిక్కర్ అండ్ మనీ కేసులో చిక్కుకోవడం వల్ల ఆప్ చీఫ్ అరవింద్‌కేజ్రీవాల్ ఇమేజ్ దెబ్బతిన్నది. అందుకే ఆప్ నేతలకి ఈ ఎన్నికల్లో తక్కువ ఓట్లు వస్తున్నాయి. ఓటమికి కారణమైంది' అని ఆయన అన్నారు. ముఖ్యంగా లిక్కర్ కేసుకి సంబంధించి కానీ, రాజకీయాలకు సంబంధించి కానీ బిజెపి నేతల ఆరోపణలపై అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడిన తీరు ప్రజలు గమనించారు. ఆయనపై ఆరోపణలు వస్తే నిర్దోషినని తాను నిరూపించుకోవాలి. ఎప్పటికీ నిజం.. నిజమే అవుతుంది. ఇలాంటి విషయాలపై ఓసారి మీటింగ్ జరిగినప్పుడు జరిగిన చర్చల సందర్భంగా నేను పార్టీలో భాగం కానని నిర్ణయించుకున్నాను. అప్పటి నుంచి నేను పార్టీకి దూరంగా ఉన్నాను అని అన్నా హజారే అన్నారు.

## ప్రజా తీర్పును అంగీకరిస్తాం : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టనున్నారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 25 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తాం అని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

## వలసదారుల విమానాల ఖర్చు మిలియన్ డాలర్లు!



వాషింగ్టన్: అధికారంలోకి వస్తే అమెరికా చరిత్రలోనే లేనంతటి భారీ ఆపరేషన్‌తో వలసదారులను వెనక్కి పంపిస్తామంటూ ఇచ్చిన హామీ అమలుకు ట్రంప్ సర్కారుకు భారీగానే చేతి చమురు వదులుతోంది. ఈ నెల 5న అమెరికా నుంచి అమృత్‌సర్‌కు 104 మంది అక్రమ వలసదారులతో చేరుకున్న అమెరికా వైమానిక దళ భారీ విమానం సీ-17ఏ గ్లోబ్‌మాస్టర్ 3 ప్రయాణ ఖర్చు చూస్తే ఎవరైనా నోరు వెళ్లబెట్టాల్సిందే. అమెరికా తమ దేశంలోని వలసదారులను సైనిక విమానంలో పంపడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) విభాగం అంచనాల ప్రకారం..వలసదారుల కోసం వాడే చార్టర్ విమానం ప్రతి గంట ప్రయాణానికి 8,577 డాలర్ల ఖర్చవుతుంది. ప్రమాదకరమైన వలసదారుల కోసమైతే ఈ ఖర్చు మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే, బలగాలు, వాహనాలు, ఇతర సరఫరాల రవాణా కోసం గ్లోబ్ మాస్టర్‌ను 1995 నుంచి అమెరికా ఎయిర్ ఫోర్స్ వినియోగిస్తోంది. ఈ భారీ విమానం ఖర్చు ఏకంగా గంటకు 28,562 డాలర్ల వరకు ఉంటుందని అమెరికా ఎయిర్ మొబిలిటీ కమాండ్ గణాంకాలు చెబుతున్నాయి. సాధారణ చార్టర్ విమానం ఖర్చుకు ఇది మూడు రెట్లు ఎక్కువ. ఎందుకంటే, ఇతర విమానాల మాదిరిగా కాకుండా ఇంధన కోసం మిలటరీ ఎయిర్ బేస్‌ల వద్దే ల్యాండవుతుంది. సైనిక విమానం అయినందున ప్రయాణం కూడా ఇతర దేశాల గగనతలంలో చేసే ప్రయా ణంతో పోలిస్తే వేరుగా ఉంటుంది. ఫ్లయిట్‌రాడార్ 24 రికార్డు ప్రకారం ఈ విమానం సోమవారం కాలిఫోర్నియాలోని శాన్‌డియాగో మెరైన్ కార్ప్స్ ఎయిర్ స్టేషన్ నుంచి బయలుదేరింది. హవాయికి వెళి పసిఫిక్ మహా సముద్రం మీదుగా ఫిలిప్పీన్స్ పమీపంలోని లుజాన్‌కు చేరుకుంది. అటు నుంచి ఇండోనేసియా, మలేసియాల మీదుగా హిందూ మహాసముద్రంలోని డీగో గార్సియా ఎయిర్ బేస్‌కు చేరుకుంది. అటు నుంచి ఇండియాలో ప్రవేశించింది. మొత్తంగా 43 గంటల ప్రయాణానికి గాను కనీసం 10 లక్షల డాలర్లు అంటే సుమారు రూ.8.78 కోట్ల వరకు ఖర్చయినట్లు లెక్కలేస్తున్నారు. అంటే ఒక్కో వలసదారుడికి 10వేల డాలర్ల వరకు అంటే రూ.8.78 లక్షల సొమ్మును ట్రంప్ ప్రభుత్వం వెచ్చించినట్లవుతోంది. సాధారణ ఎయిర్‌లైన్స్ విమానంలో శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి న్యూఢిల్లీ టిక్కెట్ ఖరీదు కనిష్టంగా వెయ్యి డాలర్లు, బిజినెస్ క్లాస్‌కైతే నాలుగు వేల డాలర్లు కావడం విశేషం.

# హైరిస్క్ జోన్‌లో వందేభారత్!

కవచ్ వ్యవస్థతో ఇంకా కాని అనుసంధానం

దేశంలో ఒకే వందేభారత్ రైలుకు కవచ్

తెలంగాణలోని ఐదు రైళ్లు ప్రమాద జోన్‌లోనే..

లోకోమోటివ్‌లలో మాత్రమే కవచ్ పరికరం

ట్రాక్, స్టేషన్లలో లేకపోవటంతో అవి నిరుపయోగమే

కవచ్ లేకుండానే వందేభారత్‌లను పెంచుతున్న రైల్వే శాఖ



కుదుపులు లేని వేగవంతమైన ప్రయాణం, ఆధునిక కప్లింగ్ సిస్టం వల్ల కోచ్‌ల మధ్య సమన్వయం, 'కవచ్' ఏర్పాటుతో ప్రమాదాలకు అతి తక్కువ ఆస్కారం.. వందేభారత్ రైళ్ల గురించి రైల్వే శాఖ చెప్పే విశేషాలివి. నిజానికి ఈ రైళ్లు హై రిస్క్ జోన్‌లో పరుగు పెడుతున్నాయి. ఒక్క ప్రాంతంలో తప్ప మరెక్కడా రైలు ప్రమాదాలు నివారించే కవచ్ వ్యవస్థ ఈ రైళ్లలో లేదు. ఢిల్లీ-ఆగ్రా, మధుర-పల్వాల్ సెక్షన్ల మధ్య 86 కి.మీ. నిడివిలో మాత్రమే వందేభారత్ రైళ్లు సురక్షితంగా ప్రయాణిస్తాయి. మిగతా ప్రాంతాల్లో సాధారణ రైళ్లకు ఉన్న ప్రమాద భయం వీటినీ వెంటాడుతోంది. గంటకు 50 - 70 కి.మీ. సగటు వేగంతో ప్రయాణించే సాధారణ రైళ్లు నిరంతరం 'రిస్క్'లో ఉంటే.. 100 కి.మీ. సగటు వేగం (గరిష్టం 130 కి.మీ.)తో దూసుకెళ్లే వందేభారత్ రైళ్లు హై రిస్కులో ఉన్నాయని స్పష్టమవుతోంది. తెలంగాణ మీదుగా నడుస్తున్న ఐదు వందేభారత్ రైళ్లు ప్రమాదకరంగానే పరుగు పెడుతున్నాయి. పట్టాలపై రైళ్ల అధిక సాంద్రత, సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరించకపోవటం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి.

### ఆ పరికరం నిరుపయోగమే..

ప్రస్తుతం వందేభారత్ రైళ్లలో కవచ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. లోకో పైలట్ నిర్లక్ష్యంగా ఉన్నా, తప్పుడు సిగ్నల్‌తో వేరే రైళ్లకు చేరువగా దూసుకెళ్లినా రైలు తనంతట తానుగా బ్రేక్ వేసుకుంటుందనే భావన చాలా మందిలో ఉంది. కానీ, రైళ్ల లోకోమోటివ్‌లలో మాత్రమే కవచ్ యంత్రం ఉంటే నిరుపయోగమే. కవచ్ వ్యవస్థ పనిచేయాలంటే, రైలు ఇంజిన్లలో కవచ్ పరికరం ఉండటంతో పాటు, ప్రతి స్టేషన్‌లో కవచ్ వ్యవస్థ ఉండాలి. అక్కడి ట్రాక్ వెంట ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్స్ ఏర్పాటు చేయాలి. ట్రాక్ వెంట ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ఉండాలి. వీటిని అనుసంధానిస్తూ ఆ మార్గంలో నిర్ధారిత నిడివిలో టెలికం టవర్లు ఏర్పాటు చేయాలి. ఇవన్నీ అనుసంధానమై పనిచేసినప్పుడే రైళ్లు వాటంతట అవి ప్రమాదాన్ని నివారించుకోగలవు. లోకో పైలట్లను కవచ్ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. మిగతావి ఏవీ లేకుండా కేవలం ఇంజిన్లలో కవచ్ పరికరంతోపరుగుపెట్టేవందేభారత్‌లు ప్రమాదాన్ని నివారించుకోలేవని నిపుణులు స్పష్టంచేస్తున్నారు.

### ఒకే మార్గంలో..

ఢిల్లీ-ఆగ్రా మధ్య దేశంలోనే అత్యంత వేగవంతమైన రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్ పరుగు పెడుతోంది. దీని వేగం గంటకు 160 కి.మీ.. ఈ వేగాన్ని సాధారణ ట్రాక్ తట్టుకోలేదన్న ఉద్దేశంతో ఆ మార్గంలో 125 కి.మీ. ప్రత్యేక ట్రాక్ నిర్మించారు. అదే మార్గంలోని మధుర-పల్వాల్ సెక్షన్ల మధ్య 86 కి.మీ. మేర పూర్తిస్థాయి కవచ్ వ్యవస్థ ఏర్పాటైంది. ఆ మార్గంలో మాత్రమే రైళ్లు కవచ్ రక్షణతో ఉన్నట్టు. ఆ మార్గంలో ఒకే ఒక వందేభారత్ రైలు నడుస్తోంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని లింగంపల్లి-వికారాబాద్-వాడీ సెక్షన్ల మధ్య 245 కి.మీ. మేర కవచ్ ఏర్పాటైంది. కానీ ఆ మార్గంలో వందేభారత్ రైలు తిరగటం లేదు. మన్మాడ్-ముధే?డ్-డోన్ మధ్య 959 కి.మీ... బీదర్-పర్భణి మధ్య 241 కి.మీ. మేర కవచ్ వ్యవస్థ ఏర్పాటైంది. నార్తర్న్ రైల్వే పరిధిలో కూడా కొంతమేర ఉంది. మొత్తంగా 1,548 రూట్ కి.మీ. మేర మాత్రమే ఇది ఏర్పడింది. మరో 3 వేల కి.మీ.లో పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం వందేభారత్ రైళ్లను పెంచటంపై ప్రదర్శిస్తున్న వేగం.. కవచ్ వ్యవస్థ ఏర్పాటులో చూపటం లేదు.

# 'కారుణ్యం' శాపం కారాదు!



వైద్య కారణాల రీత్యా ఎప్పటికీ కోలుకోలేని అచేతన స్థితికి చేరుకుని, మరణం తప్ప మరో దారిలేని రోగులకు 'కారుణ్య మరణం' ప్రసాదించే నిబంధనలు దేశంలోనే తొలిసారి కర్ణాటకలో అమల్లో కొచ్చాయి. వాస్తవానికి కేరళ, గోవా, మహారాష్ట్రలు ఇప్పటికే ఇందుకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నాయి. అయితే కర్ణాటక మరో అడుగు ముందుకేసి సవివరమైన న్యాయ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఈ విషయంలో 2018లోనూ, 2023లోనూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీచేసింది. ప్రభుత్వాలు తగిన చట్టాలు చేసేవరకూ ఇవి అమల్లో వుంటాయని ప్రకటించింది. ప్రపంచంలో ఇప్పటికే చాలా దేశాలు ఇందుకు సంబంధించిన చట్టాలు తీసుకొచ్చాయి. సమస్య చాలా జటిలమైనది. మంచానికి పరిమితమైపోయిన రోగులు లోలోపల ఎంత నరకం చవి చూస్తున్నారో బయటి ప్రపంచానికి తెలియదు. నిత్యం సేవలందించే వైద్య సిబ్బందికి, నిరంతరం కనిపెట్టుకుని వుండే కుటుంబ సభ్యులకు సైతం ఆ రోగుల అంతరంగం, వారు పడుతున్న యాతనలు అర్థంకావు. వ్యాధి నయమయ్యే అవకాశం ఎంతమాత్రం లేదని, వైద్య ఉపకరణాల సాయంతో కోమాలో మంచంపై వెళ్లదీయటం తప్ప మరో మార్గం లేదని తెలిశాక వారిని ఆ స్థితి లోనే ఉంచటం సరికాదన్న వాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. అందుకు విరుద్ధంగా ప్రాణం పోసే శక్తిలేని మనిషికి ప్రాణం తీసే హక్కు ఎక్కడిదన్న వాదనలూ ఉన్నాయి. ఒక మానవ మృగం సాగించిన లైంగిక హింస పర్యవసానంగా కోమాలోకి వెళ్లి ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ (కేఈఎం) ఆసుపత్రి బెడ్‌పై దాదాపు 42 ఏళ్లపాటు జీవచ్ఛవంలా బతికి 2015లో కన్నుమూసిన అరుణా రామచంద్ర శాన్‌బాగ్ కేసు ఉదంతంలో తొలిసారి ఈ కారుణ్య మరణం అంశం చర్చ కొచ్చింది. ఆమె దశాబ్దాల తరబడి జీవచ్ఛవంలా రోజులు వెళ్లదీయటం చూడలేకపోతున్నానని,ఇంకా ఎన్నాళ్లపాటు ఆమె ఇలా కొనసాగాల్సి వస్తుందో వైద్యులు కూడా చెప్పలేకపోతున్నారని జర్న లిస్టు పింకీ విరానీ సుప్రీంకోర్టు ముందు 2009లో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె ప్రశాంత మరణా నికి అవసరమైన ఆదేశాలివ్వాలని విరానీ విన్నవించుకున్నారు. కానీ ఆమె శాన్‌బాగ్ కుటుంబ సభ్యు రాలు కాకపోవటంతో సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇలాంటి స్థితికి చేరుకున్న రోగుల కారుణ్య మరణానికి చట్టబద్ధతను కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించింది. అయితే ఆ తీర్పు అరుణకు 'పునర్జన్మ'నిచ్చిందంటూ ఆమెకు సేవలు చేస్తున్న నర్సులంతా మిఠాయిలు పంచుకుని పండుగ చేసుకున్నారు. రిటైరవుతున్నవారి స్థానంలో వచ్చే కొత్త నర్సులు సైతం ఆమెను కంటికి రెప్పలా చూసుకునేవారు. కారుణ్య మరణంపైనే కామన్ కాజ్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పునిస్తూ 2018లో తొలిసారి మార్గదర్శకాలు రూపొందించింది. ఆ మార్గదర్శకాలను మరింత సరళం చేస్తూ 2023లో మరో తీర్పునిచ్చింది. హుందాగా జీవించటం మాత్రమే కాదు... హుందాగా మరణించటం కూడా రాజ్యాంగంలోని 21వ అధికరణం పరిధిలోకి వస్తుందని చెప్పింది. అయితే కారుణ్య మరణం కేసుల్లో ఇమిడివుండే జటిల సమస్యలేమిటో, వాటిని స్వప్రయోజన పరులు ఎలా ఉపయోగించుకునే ప్రమాదమున్నదో న్యాయమూర్తులు గుర్తించే వుంటారు. అందుకే ఆ మార్గదర్శకాలు అత్యంత జాగ్రత్తగా రూపొందించారు. తిరిగి కోలుకునే అవకాశం లేదని, కేవలం వైద్య సాయంతో జీవచ్ఛవాల్లా బతుకీడ్చక తప్పదని గుర్తించిన రోగులకు ఇది వర్తిస్తుందని ధర్మా సనం తెలిపింది. అలాగే చికిత్స తీసుకునేముందే రోగి ఆ ప్రక్రియలో ఎదురుకాగల ప్రమాదాన్ని గుర్తించి, ఆ పరిస్థితి ఏర్పడిన పక్షంలో వైద్యాన్ని నిలిపేయటానికి అంగీకారం తెలిపే ముందస్తు ఆదేశం(ఏఎండీ)పై సంతకం చేసి ఇవ్వొచ్చు. దాన్ని 'లివింగ్ విల్'గా పరిగణించాల్సి వుంటుంది. ఒకవేళ అది రోగి ఇవ్వలేని పక్షంలో వైద్యానికి ముందు ఆయన తరఫున కుటుంబంలోని పెద్ద ఎవరైనా ఏఎండీని అందజేయొచ్చు. దాని ఆధారంగా రోగికి అమర్చే ఆక్సిజన్ మాస్క్, వెంటిలేటర్, ఇతరేతర ఉపకరణాల వంటి ప్రాణావసర వ్యవస్థల్ని తొలగిస్తారు. అయితే ఈ ప్రక్రియ సవ్యంగా సాగడానికీ, ఎలాంటి లొసుగులకూ ఆస్కారం లేకుండా ఉండటానికీ ప్రతి ఆసుపత్రిలోనూ ముగ్గు రేసి సీనియర్ డాక్టర్లతో రెండు బోర్డులు ఏర్పాటుచేయాలి. ప్రాథమిక స్థాయి బోర్డు తన అభిప్రాయం చెప్పాక, సెకండరీ బోర్డు మరోసారి పరిశీలించాలి. జిల్లా వైద్యాధికారి ఈ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకోవాలి. దీన్ని ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరిశీలించాలి. ఆమోదించిన పక్షంలో ఆ సంగతిని హైకోర్టు రిజిస్ట్రార్‌కి తెలపాలి. ఇలాంటి అంశాల్లో కుటుంబ సభ్యుల మధ్యే ఏకాభిప్రాయం కుదరక పోవచ్చు. అందుకే విడివిడిగా అందరితో మాట్లాడటం, వారిఅంగీకారం విషయంలో ఇమిడి వున్న సమస్యలేమిటో చెప్పటం ఎంతో అవసరం.ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రక్రియ దుర్వినియోగమయ్యే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. డబ్బు కోసం, ఆస్తుల కోసం ఆరాటపడుతూ ఎంతకైనా తెగించే లోకంలో స్వపరభేదాలుండవు. ఇది గాక వైద్యానికి తడిసి మోపెడవుతుందన్న భయంవల్ల లేదా త్వరగా 'వదుల్చుకోవాలన్న' తొందర వల్ల వైద్యులను పక్కదోవ పట్టించే ప్రబుద్ధులుంటారు. కనుక ఈ సమస్య చుట్టూ అల్లుకుని వుండే చట్టపరమైన అంశాలు సరే... నైతిక, సామాజిక, ఆర్థిక అంశాలను సైతం తరచి చూడక తప్పదు. సమాజ పోకడలు ఎలా వుంటున్నాయో గమనించుకోక తప్పదు. 'హుందాగా మరణించటం' హక్కే కావొచ్చు... కానీ అది 'మరణించటానికి గల హక్కు'గా పరిణమించకూడదు. ఈ 'హక్కు' నిస్సహాయ రోగుల పాలిట శాపంగా మారకూడదు.

# 10న ఫ్రాన్స్‌కు.. 12న అమెరికాకు

### ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు ఖరారు
### ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి ఏఐ సదస్సుకు
### డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ఖరారయ్యింది. ఆయన ఈ నెల 10 నుంచి 12వ తేదీ దాకా ఫ్రాన్స్‌లో12, 13వ తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ శుక్రవారం ఈ విషయం వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి కృత్రిమ మేధ(ఏఐ) కార్యాచరణ సదస్సులో మోదీ పాల్గొంటారని చెప్పారు. అలాగే ఇండియా-ఫ్రాన్స్ సీఈఓల సదస్సుకు హాజరవుతారని అన్నారు. ఫ్రాన్స్‌లోని ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పరిమెంటల్ రియాక్టర్‌ను మోదీ సందర్శిస్తారని వెల్లడించారు. అమెరికా పర్యటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి సమావేశమవుతారని పేర్కొన్నారు. మోదీ పర్యటనతో భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని తెలియజేశారు. ఇరుదేశాల మధ్య పరస్పర సంబంధాలు, ద్వైపాక్షిక అంశాలు, కీలక రంగాల్లో భాగస్వామ్యంపై మోదీ, ట్రంప్ చర్చిస్తారని వివరించారు. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం కొలువుదీరిన మూడు వారాల్లోపే నరేంద్ర మోదీకి ఆహ్వానం అందిందని అన్నారు. తమ దేశంలో పర్యటించాల్సిందిగా ట్రంప్ ప్రభుత్వం ఆయనను ఆహ్వానించిందని చెప్పారు. ఇండియాతో భాగస్వామ్యానికి అమెరికా ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదొక ప్రతీక అని విక్రమ్ మిస్త్రీ వివరించారు.

### ట్రంప్‌ను ఒప్పిస్తారా?

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా అమెరికాలో అడుగుపెట్టబోతున్నారు. వారిద్దరి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయ అక్రమ వలసదార్లను వెనక్కి పంపిస్తున్న సమయంలో మోదీ, ట్రంప్ సమావేశం కాబోతున్నారు. భారత్-అమెరికా మధ్య వ్యాపారం, వాణిజ్యం, రక్షణ, ప్రాంతీయ భద్రత వంటి కీలక అంశాలపై వారు విస్తృతంగా చర్చించబోతున్నట్లు సమాచారం. ఇరు దేశాల నడుమ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై వారు ప్రత్యేకంగా దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఇంధన భద్రత, కృత్రిమ మేధ(ఐఏ) వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకొనేలా నిర్ణయం తీసుకోవచ్చు. అక్రమ వలసదార్ల సమస్యను పరిష్కరించే విషయంలో ట్రంప్ ప్రభుత్వం చురుగ్గా పని చేస్తున్న సంగతి తెలిసిందే. మోదీతో భేటీలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చే వీలుంది. భారతీయ అక్రమ వలసదార్లపై కఠినంగా వ్యవహరించకుండా మోదీ తన మిత్రుడైన ట్రంప్‌ను ఒప్పిస్తారా? అనేది వేచి చూడాలి. అమెరికాలో ఎలాన్ మస్క్ సహా ప్రముఖ వ్యాపారవేత్తలతో మోదీ సమావేశం కానున్నారు.

### ట్రంప్ ప్రియమిత్రుడు..మోదీ గొప్ప నాయకుడు

ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనతో మాట్లాడిన అతికొద్ది మంది ప్రపంచ దేశాల నేతల్లో మోదీ కూడా ఉన్నారు. గతవారం కూడా ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. వలసలు, భద్రత, వాణిజ్య సంబంధాలపై వారు చర్చించుకున్నారు. ట్రంప్, మోదీ మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయని వైట్‌హౌస్ ప్రకటించింది. ట్రంప్‌తో మోదీకి చక్కటి స్నేహ సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ తనకు ప్రియమిత్రుడు అని మోదీ చెబుతుంటారు. మోదీ గొప్ప నాయకుడు అని ట్రంప్ సైతం ప్రశంసించారు. అయితే, ఇండియాలో అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లు అధికంగా విధిస్తున్నారని ట్రంప్ ఆక్షేపించారు. ఇండియాను టారిఫ్ కింగ్‌గా అభివర్ణించారు. గత వారం భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ట్రంప్ వ్యాఖ్యల ప్రభావం కనిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని రకాల మోటార్ సైకిళ్లతోపాటు పలు ఉత్పత్తులపై టారిఫ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. మోదీ చివరిసారిగా 2024 సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటించారు. క్వాడ్ దేశాల అధినేతల సదస్సులో పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com